నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 26 మే 2023

ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశం



నవతెలంగాణ - ములుగు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణ సందర్భంగా చేపట్టే పోడు పట్టాల పంపిణీ, హరితహారం, ఇండ్ల పట్టాల పంపిణీ వంటి పలు అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్ ఆరుగురు పై కేసు నమోదు



నవతెలంగాణ-చిట్యాల

నిషేధిత పేకాట ఆడుతున్న ఆరుగురుని పేకాట రాయుళ్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎండి శాఖహాన్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారు కళ్ళు మండువా వద్ద గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మా పోలీస్ సిబ్బందితో దాడి చేయగా గ్రామానికి చెందిన కంచు తిరుపతి, గోపగాని కుమారస్వామి, కంచర్ల నాగరాజు ,కంచర్ల మధు, నగరం పోచాలు, జెన్న సురేష్ లు పేక ముక్కలు ఆడుతున్న క్రమంలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి నగదు 24 వేల రూపాయలు మూడు బైకులు ఐదు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దాడిలో వారి వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన బిటి పత్తి విత్తన ధరలు

పాకెట్‌పై రూ.43 పెంపు
ఉమ్మడి వరంగల్‌పై రూ.4.30 కోట్ల భారం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఏడాది బిటి పత్తి విత్తన ధరలను ప్యాకెట్‌పై రూ.43 పెంచడంతో రైతులపై తీవ్ర భారం పడనుంది. గత ఏడాది పత్తి విత్తన ధర ప్యాకెట్‌కు రూ.810 లుండగా, ఈసారి రూ.43 పెంచడంతో ప్యాకెట్‌కు రూ.853కు పెరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతియేటా 4 లక్షల 80 వేల ఎకరాల నుండి 5 లక్షల ఎకరాల మేరకు పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. ప్రతియేటా పత్తి సాగు పెరుగుతూనే వుంది. ఈ క్రమంలో ఈ ఏడాది బిటి పత్తి విత్తన ధరలను సదరు కంపెనీలు రూ.43లు పెంచడంతో భారీ వ్యయం రైతులపై పడనుండి. ప్యాకెట్‌పై రూ.43ల పెంపుతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగంపై రూ.4.30 కోట్ల భారం పడనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతియేటా పత్తి సాగును రైతులు గణనీయంగా పెంచుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఈ వానాకాలంలో బిటి పత్తి విత్తన ప్యాకెట్‌పై కంపెనీలు రూ.43ల ధరను పెంచారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీంతో పత్తి రైతులపై గణనీయమైన ప్రభావం పడనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి యేటా 4.50 లక్షల ఎకరాల నుండి రూ.4.80 లక్షల ఎకరాల మేరకు పత్తి సాగవుతుంది. ఈ వానాకాలంలో ఈ సాగు 5 లక్షల ఎకరాలకు పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో బిటి పత్తి విత్తన కంపెనీలు ప్యాకెట్‌పై రూ.43లు పెంచడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాపై రూ.4.12 కోట్ల నుండి రూ.4.30 కోట్ల మేరకు భారం పడనుంది. ఇప్పటికే పత్తి సాగుపై పెట్టుబడి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో తాజాగా బిటి పత్తి విత్తన ధరలు పెరుగుతుండడంతో మరింత పెట్టుబడి పెరుగనుంది. ఎకరాకు రెండు ప్యాకెట్ల పత్తి విత్తనాలను నాటుతున్నారు.దీంతో ఒక్కో రైతుపై ఎకరాకు రెండు ప్యాకెట్లకుగాను రూ.86 భారం పడనుంది. గతంలో ప్యాకెట్‌పై రూ.810 ధర వుండగా, ఈసారి రూ.43 పెంచి రూ.853లకు విక్రయిస్తున్నారు.

పెరుగనున్న పత్తి సాగు

రాష్ట్ర ప్రభుత్వం పత్తిసాగును పెంచడాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ వానాకాలం వ్యవసాయ సాగు ప్రణాళికలో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తి సాగు 5 లక్షల ఎకరాలకు పెరిగే అవకాశాలున్నట్లు వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఎకరాకు ఒకే ప్యాకెట్ బిటి పత్తి విత్తనాలను నాటే రైతులు తాజాగా ఎకరాకు రెండు ప్యాకెట్ల విత్తనాలను నాటుతున్నారు. వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్స్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో సహజంగానే పత్తి సాగుకు రైతులు మొగ్గే అవకాశముంది. ఇందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు వానాకాలం సాగులో పత్తి సాగును పెంచడానికి కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో విడుదల చేసిన వానాకాలం సాగు ప్రణాళికలను బట్టి పత్తి సాగు పెరిగే అవకాశాలు గణనీయంగా కనిపిస్తున్నాయి.



పత్తికే రైతుల మొగ్గు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో పత్తిని రైతులు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. హన్మకొండ జిల్లాలోనే ప్రతి యేటా 85 వేల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో ఇంకా పత్తిని రైతులు అధికంగా సాగు చేస్తారు. జిల్లాల పునర్విభజనకు ముందు కూడా వరంగల్ జిల్లాలో పత్తి సాగు గణనీయంగా జరిగేది. తాజాగా జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లులు పెరగడం, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ కూడా ప్రారంభం కానుండడంతో పత్తిని సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు.

నకిలీలను అరికట్టాలి..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తిని అధికంగా సాగు చేస్తారన్న విషయం విదితమే. ఈ క్రమంలో జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేని బిటి పత్తి విత్తనాలు గ్రామస్థాయిలో విక్రయించే అవకాశాలు గణనీయంగా వున్నాయి. అక్రమ బిటి పత్తి విత్తనాల వ్యాపారాన్ని అరికట్టడానికి పోలీసులు, విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. గతంలో జిల్లాలో నకిలీ, కల్తీ పత్తి విత్తనాలతో తీవ్రంగా నష్టపోయిన అనుభవాలు రైతులకు వున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతుంది.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పోరాడి సాధించిన తెలంగాణలో వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచామని, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలం కొంపల్లి గూడాడ్ పల్లి,గొర్లవీడు నేరేడుపల్లి, వజన పల్లి గ్రామాలలో గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న రైతులకు పంట నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేవలం భూపాలపల్లి మండలంలో 1863 మంది రైతులకు రూ.8903250 చెక్కులు రాగా 1036మంది రైతులకు రూ.5087880 విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాడు అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యానవనశాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటలను పరిశీలించి దెబ్బతిన్న పంటలకి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి వెంటనే నిధులను మంజూరు చేశారన్నారు. కరోన సంక్షోభం వలన కొద్ది సమయం అయినప్పటికీ అంతిమంగా చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతు బంధు, బీమాతో సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతిగా నిలిచాడని అన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని నేరుగా రైతు కల్లాల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులను సంఘటితం చేస్తూ రైతు వేదికలను నిర్మించారన్నారు. ప్రత్యామ్నాయ పంటల్లో పామాయిల్ సాగు చేసే రైతులకు సబ్సిడీ అందిస్తుందన్నారు. వేసవిలో గ్రామాలలో వ్యవసాయ శాఖ, ఉద్యనవన శాఖ అధికారులు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో పాడి పరిశ్రమ మరియు కోళ్ల పరిశ్రమకు మొగ్గు చూపాలన్నారు. ప్రత్యేక వనరుల ఉత్పత్తి కార్యక్రమాల పై అధికారులు అవగాహ కల్పించాలన్నారు.



మే నెల గడుస్తూన్నప్పటికీ ఇంకా చాలా చోట్ల వరి కోతలు కాకపోవడం బాధాకరమని అన్నారు. జూన్ 15 నాటికి తొలకరి జల్లులు వస్తాయి కాబట్టి రైతులు వచ్చే వ్యవసాయ సంవత్సరానికి పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.

సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే...

భూపాలపల్లి మండలం గూడాడ్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాల పోలీస్‌శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామస్తులందరూ కలిసి పోలీస్ శాఖ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. సీసీ కెమెరాలు వల్ల గ్రామాలలో చాలా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవచ్చని అన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

భూపాలపల్లి మండలం కొంపల్లి, గోర్లవీడు గ్రామాలకు చెందిన 11మంది లబ్ధిదారులకు రూ. 11లక్షల పై చిలుకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ రఘుపతి రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయభాస్కర్, భూపాలపల్లి డిఎస్‌పి రాములు, భూపాలపల్లి సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎంపీపీ మండల లావణ్య సాగర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రఘుపతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, పెట్టుబడిదారులకు లాభాలు గణనీయంగా పెరుగుతున్నాయని, భావోద్వేగాలతో మతాన్ని రాజకీయ స్వార్థం కోసం దుర్వినియోగ పరుస్తున్నారని, అందుకే బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సమ్మెట రాజమౌళి అధ్యక్షతన మతోన్మాద ప్రభావం కార్మిక వర్గ ఐక్యత అనే అంశంపై సెమినార్ జరిగింది. ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, ప్రభుత్వఆస్తులను కార్పొరేట్ శక్తులకు తెగనమ్మడం, ఎల్ఐసి బ్యాంకింగ్ తదితర ఆర్థిక సంస్థలను బలహీనపరచడం, బ్యాంకులు ఎల్ఐసి సంస్థ నుండి ప్రజల సొమ్మును ఆదానికి దారాదత్తం చేయడం వంటి చర్యలకు పూనుకుంటోందని అన్నారు. దేశంలో రోజురోజుకు బీజేపీ పట్ల వ్యతిరేకత పెరగటం వల్ల రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో కార్మికుల ఐక్యతను పక్కదారి పట్టించేందుకు మతోన్మాద శక్తులు దేశంలో విద్వేషం రెచ్చగొడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఆర్టికల్ 370 రద్దు, మైనారిటీలపై మూక దాడులు, గోరక్షణ పేరిట హత్యలు, మైనారిటీల ప్రార్థనా స్థలాలపై దాడులు చేస్తున్నారని వివరించారు. ఇటువంటి చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యతతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ విధానాలు మతోన్మాద



చర్యల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో విస్తతంగా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. మే 30న సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన అన్ని మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహిస్తామని అన్నారు. కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సెమినార్ లో జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, గుగులోత్ సరోజ, పోతుగంటి మల్లయ్య, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, వెలిశాల సుధాకర్, గుగులోత్ ఝాన్సీ, నీలం కష్టవేణి, స్నేహబిందు, జంగం కళావతి, బత్తుల వెంకన్న, ఆజాద్, సేవ్య బాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. గురువారం ఆయన బల్దియా ఇంజనీ రింగ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ రిజర్వాయర్, ధర్మసాగర్ 60 ఎంఎల్ డీ నీటి శుద్ధికరణ కేంద్రం, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్, కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ లను పర్యటించి వరంగల్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించా రు. ఈ సందర్భంగా ధర్మసాగర్, వడ్డేపల్లి, కేయూ, దేశాయిపేట్ ఫిల్టర్ బెడ్‌లలో తాగునీటి సామర్థ్యం, రోజు పంపింగ్ అవుతున్న రావాటర్, శుద్ధికరణ జరుగుతున్న నీరు, రోజు నీటి సరఫరా ఎంత జరుగుతోందో, ఎన్ని రిజర్వాయర్ల,ద్వారా



అందజేత, వేసిన పైప్ లైన్లు, మొదలగు గణాంకాలను పరిశీలించారు. అనంతరం కేయూ ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో జీడబ్ల్యుఎంసీ నిర్వహిస్తున్న మెటీరియల్ రికవరీ సెంటర్లో 23 డీ ఆర్‌సీ సెంటర్ల ద్వారా వచ్చే పొడి వ్యర్థాలను కమిషనర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట బల్దియా ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేశ్, ఈఈ లు శ్రీనివాస్ రావు, రాజయ్య, శ్రీనివాస్,మిషన్ భగీరథ గ్రిడ్ రామాంజనేయులు, పబ్లి హెల్త్ ఈఈ రాజ్ కుమార్, డీఈలు రవికుమార్ సంతోష్ బాబు తదితరులు ఉన్నారు.

సీఎంతో కలెక్టర్లు, ఎస్పీల సమావేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగంగా సీఎం కేసీఆర్ నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ, వరంగల్, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. గురువారం హైద్రాబాద్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకుగాను కలెక్టర్‌లకు రూ.105 కోట్లను సీఎం విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్య, సిహెచ్. శివలింగయ్య, భవేశ్ మిశ్రా, ఎస్. కృష్ణ ఆదిత్య, శశాంక, వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్, ఎస్పీలు జె. సురేందర్‌రెడ్డి, శరత్‌చంద్రపవార్, గౌస్ ఆలం పాల్గొన్నారు.

రోడ్డుపై రైతుల ధర్నా

నష్టపరిహారం రూ. 40,000 చెల్లించాలని డిమాండ్

నవతెలంగాణ జనగామ



వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు రూ 40 వేలు చెల్లించాలని రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. గురువారం జనగామ హుస్నాబాద్ జాతీయ రహదారి వడ్లకొండ వద్ద జనగామ మండలానికి చెందిన వడ్లకొండ గానుగుపాడు ఎర్రగులపాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు బయటాయించి ఆందోళన నిర్వహించారు. గంటకు పైగా రైతులు రోడ్డుపై కేటాయించడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు ఎల్లబోయిన హరీష్ గాదె అనిల్ ధర్మేందర్లు మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగళ్ల వానతో వేసిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. దీంతో రైతన్న పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఎకరాకు రైతు పెట్టిన పెట్టుబడిలో కనీసం 10శాతం కూడా రావడం లేదన్నారు. వెంటనే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు జి నర్సయ్య, మహేందర్, ఉపేందర్, అమర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పంటలు దగ్ధం

రూ.5లక్షల విలువైన ఆస్తి నష్టం

నవతెలంగాణ-రేగొండ



మండలంలోని రేపాక గ్రామానికి చెందిన బోయిని రాజయ్య తన వ్యవసాయ భూమి5 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట , అంతర్ పంటగా మొక్కజొన్నను సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తన వ్యవసాయ మీదుగా వెళ్లిన విద్యుత్తు 11 కెవి వైర్లు కిందికి వేలాడి ఉండడంతో వైర్లు ఒకదానికి ఒకటికి , రాపిడి జరగడంతో నిప్పులు చెలరేగి వచ్చి మొక్కజొన్న పంటపై పడడంతో ఒక్కసారిగా మొక్కజొన్న పంట అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి, దీంతో మంటలు వ్యవసాయ భూమి అంతా విస్తరించడంతో భూములో సాగు చేస్తున్న మొక్కజొన్న, ఆయిల్ ఫామ్ పంట డ్రిప్పు పైపులు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు రాజయ్య రోధిస్తూ తెలిపారు. చేతికి వచ్చే సమయంలో పంట భూమి పాలు కావడంతో రైతు లబో దిబో మంటూ రోధిస్తున్నాడు. ఇదంతా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని రైతు రాజయ్య తెలిపారు. ఈ క్రమంలో ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను ఆరిపారు, అప్పటికే పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట ఆయిల్ ఫామ్ మొక్కలు డ్రిప్ పైపులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపాడు. సుమారుగా 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు ప్రభుత్వం తనను ఆదుకోవాలని రోధిస్తూ వేడుకున్నాడు.

తరుగు పేరుతో రైతుల దోపిడీ

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

తరుగు పేరుతో రైతుల దోపిడీ గురౌతున్నారని,రైతుల దగ్గర నుండి 10 నుంచి 12 కేజీలను మిల్లర్లు కోత కోత పెట్టడం సరి అయింది కాదని ఎమ్మెల్యే అన్నారు. వెంకటాపూర్ మండలంలోని కేశవ పూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాటానికి అవస్థలు పడుతున్నారు అని పంట సీజన్లు మారుతున్నా రైతుల పరిస్థితి మాత్రం మారడం లేదు అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల చేతిలో అన్నదాతల దోపిడీ ఈ ఏడాది కూడా కొనసాగుతోందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో, తరుగు కింద క్వింటాల్‌కు 10 కేజీల నుంచి12 కేజీల వరకు కట్ చేస్తున్నారన్నారు. గత నెలలో రెండుసార్లు వడగండ్ల వానలతో పంటలు దెబ్బతిన్నాయని, ఈ స్థితిలో పంటను అమ్ముకునేందుకు కూడా రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది అన్నారు. ఇప్పుడు తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని ఇదేంటి అని రైతులు అడిగితే మా దగ్గర అన్లోడ్ లేదు మీకు నచ్చిన చోట అమ్ముకొండి అని రైతులను



బెదిరిస్తున్నారన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ చిరువ తీసుకొని మిల్లర్ల తో ఒక సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు తరుగు లేకుండా కొనేవిధంగా చూడాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖబీర్, పచ్చిమట్ల రాంబాబు,తోట భద్రయ్య,ప్రభాకర్ రెడ్డి, గండ్ర బాబురావు,భిక్షపతి ఏళ్లస్వామి,సంతోష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వం

ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాలను ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు హామీలకు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు.నెల రోజులు కావస్తున్న కాంటాలు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.ధాన్యం తూకం వేసిన వెంటనే రసీదును రైతులకు అందజేయాలని అన్నారు. ఇప్పటికైనా కాంటాలు ఏర్పాటు చేసి తక్షణమే రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు సెంటర్ లో జరుగుతున్న అన్యాయం గురుంచి తాలు పేరుతో ప్రతి బ్యాగు కి రెండు కిలోల చొప్పున వడ్లను కట్ చేయడం వల్ల రైతులు తీవ్రంగా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు.



రవాణా సౌకర్యం లేదు వర్షం వస్తె టార్ఫిలినుల్లు లేవు, ఇప్పటికైనా కాంటాలు ఏర్పాటు చేసి తక్షణమే రైతులకు న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు వెంనూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, ప్రచార కార్యదర్శి కారంగల తిరుపతి గౌడ్, నాయకులు మంత్రి విజయరాజు, చీమల వెంకటస్వామి, కొట్టే శ్రీహరి, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, తిరుపతి యాదవ్, మేడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

యూటీఎఫ్ సేవలు అభినందనీయం

మండల విద్యాధికారి భగవాన్

నవతెలంగాణ-జనగామ

విద్యారంగంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమనిమండల విద్యాధికారి భగవాన్ అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ,పూలే అధ్యయన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఎంఈఓ ప్రారంభించారు. యుటిఎఫ్ జనగామ మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సమావేశంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. గ్రామీణప్రాంతాలలోని విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల భయాన్ని తొలగించి ,అభిరుచిని పెంచడానికి ఉచిత శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా లో 4 కేంద్రాలలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించడం పట్ల యుటిఎఫ్ సంఘాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకొరకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రపంచ భాషగా ఆంగ్లం పై పట్టుసాధిస్తే ఉన్నత చదువులు చదవడానికి సులభం అవుతుందని, ప్రపంచంలో ఏక్కడైనా రాణించగలుతారని అన్నారు. జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ తరగతులకు హాజరు కావడంతో



పాటు విద్యారులందరు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ నెల 31 వరకు తరగతులు నిర్వహిస్తామని , ఆసక్తి కలవారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆకాడమిక్ కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు ,శిక్షణా తరగతులు ఇంచార్జి కె ఆగయ్య ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్టమూర్తి, ఎస్ఎంసి ఛైర్మెన్ బీర్రు సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన కనకయ్య, త్రివిక్రమరావు, తదితరులు పాల్గొన్నారు.

విసునూరులో రైతుల ఆందోళన

ధాన్యానికి నిప్పు పెట్టిన రైతులు

నవతెలంగాణ-పాలకుర్తి



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటాలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఎగుమతులు లేకపోవడంతో రైతులు ధాన్యానికి నిప్పు పెట్టి ఆందోళనకు దిగిన సంఘటన గురువారం మండలంలోని విసునూరులో చోటుచేసుకుంది. కాంటాలైన ధాన్యాన్ని ఎగుమతులు చేసేందుకు లారీలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం పండించిన ధాన్యాన్ని మద్దతు ధర కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఎగుమతులు చేయడంలో నిర్వాహకులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెండు నెలలుగా కాంటాలైన ధాన్యం ఎగుమతులు కాకపోవడంతో నిరాశ, నిస్పృహలకు గురైన రైతులు ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన తెలిపారు. రైతులు చేస్తున్న ఆందోళనకు స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంటాలైన ధాన్యాన్ని వెంటనే ఎగుమతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, దేవరుప్పుల ఎస్సై మునావత్ రమేష్ నాయక్, ఆర్ ఐ రాకేష్ లు కొనుగోలు కేంద్రానికి చేరుకొని కాంటాలైన ధాన్యం బస్తాలను లారీల ద్వారా తరలించారు.

హెూర్డింగ్‌లు, ఫ్లెక్సీలు తొలగించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ- కాటారం



కాటారం కేంద్రంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థల హెూర్డింగ్‌లు, ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోయి హెూర్డింగ్లను, ఫ్లెక్సీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్ల పేరిట ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. డీఈవో, ఎంఈఓ స్పందించి సదరు యజమానులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే సమరశీల పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ పలిమెల మండల కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-పలిమెల



మండల కేద్రంలో కేవీపీఎస్(కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ సమక్షంలో పలిమెల మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా పంకెన గ్రామానికి చెందిన పాగె. పొట్టయ్య గారిని, ఉపాధ్యక్షులుగా జనగామ సూరిబాబు, కలుగూరి దిలీప్, కుమ్మరి తిరుపతి గారిని ప్రధాన కార్యదర్శిగా పాగె సంతోష్ , సహాయక కార్యదర్శులుగా కలుగూరి. సమ్మయ్య, కలుగూరి. సడవలి కోశాధికారిగా కుమ్మరి సమ్మయ్య గారిని , ప్రచార కార్యదర్శిగా పాగె మోహన్ , కార్యవర్గ సభ్యులుగా అనపర్తి. సంజీవ్, పాగె రామయ్య, జాడి. భాస్కర్, కోడి శ్రీరాములు, పాగె రాజయ్య,పాగె సడవలి. పాగె. భాస్కర్, కలుగూరీ. రాజు నియమించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఆశయాల బాటలో నేటి యువతరం నడవాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలన్నారు. అసమానత లేనటువంటి సమసమాజ నిర్మాణం కోసం కృషిచేయాలని అన్నారు. నేటికీ కులవివక్ష, అంటరానితనం చాపక్రింద నీరులా కొనసాగుతుందని ఈ వివక్ష రూపాలను రూపుమాపెందుకు ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు.

బాధితునికి ఎల్‌ఓసి అందజేత



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కు కొద్దిరోజుల క్రితం తెలిపాడు.చైర్మన్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% రూ.75,000 ఎల్‌ఓసి మంజూరు చేయించారు. గురువారం బాధితునికి జడ్పీ చైర్మన్ తనయుడు, యువనాయకుడు పుట్ట శ్రీహర్ష అందజేశారు.

కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ




నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 33మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఎమ్మెల్యే సీతక్క గురువారం లబ్ధిదారులకు అందించారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందాలి అనేదే మా ఉద్దేశం అని, 18 యేండ్లు దాటిన ఆడ పిల్లలకు పెళ్లి చేయాలని, చిన్న వయస్సు లో పెళ్ళిళ్ళు చేయకూడదని లబ్ధి దారులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంగిలి రవి శ్రీలత తో పాటు తహశీల్దార్ మంజుల,ఎంపిడిఓ ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

సాగుకు రైతులు సన్నద్ధం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈ సంవత్సరం ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం అవు తున్నారు. అప్పుడప్పుడు జల్లులు కురుస్తుండడంతో తొలకరి మాదిరిగా భావించిన రైతులు ఇప్పటికే చేను సెలకల్లో పుల్ల కట్టెలు ఏరి కుప్పలుగా పోసి తగలబెడుతూ దున్నేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రధానంగా పత్తి సాగు చేసిన రైతులు పత్తి పంటకాలం ఎప్పుడో ముగియడంతో మళ్లీ పత్తి వేసే ముందు అన్ని సిద్ధం చేసుకునేందుకు సాగుకు సన్నద్ధం అవు తున్నారు.



గోవిందరావుపేట మండల వ్యాప్తంగా సుమారు 5 ఎకరాలకు పైచిలుక పత్తిని సాగు చేస్తారు. మండలంలో మచ్చాపురం, బుస్సాపురం, రంగాపురం, ప్రాజెక్టు నగర్, ముత్తాపురం, దుంపల్లిగూడెం, ఎల్బీనగర్, రాంనగర్, మాన్య తండా, బాలాజీ నగర్, పాపయ్యపల్లి, చంద్ర గూడెం, అమ తండా, మొద్దులగూడెం, లక్ష్మీపురం, కర్లపల్లి, చంద్రు తండా, పాత నాగారం, ఇప్పలగడ్డ, టపా మంచ, మొట్ల గూడెం గ్రామాల్లో రైతులు పోడు భూములు నీటి సౌకర్యం లేని తేలికపాటి నేళ్లలోనూ బంక భూములలో పత్తిని సాగు చేస్తూ ఉంటారు. గత రెండు సంవత్సరాలుగా పత్తికి మంచి డిమాండ్ ఉండడంతో రైతులు ఈసారి ఎక్కువ విస్తీర్ణంలో పత్తిని సాగు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత పంటలు తాలూకు అవశేషాలను పూర్తిగా తొలగించి పశువులు ఉన్న రైతులు నాగళ్ల ద్వారాను పశువులు లేని రైతులు ట్రాక్టర్ ద్వారా దుక్కిని దున్నేందుకు సన్నద్ధం అవుతున్నారు. రవాణా సౌకర్యం లేని రైతులు ఇప్పటికే అవసరమైన ఎరువులను విత్తనాలను సమకూర్చుకుంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే అధిక ధరను గత రెండు సంవత్సరాలుగా అమ్ముతున్న రైతులు ఈసారి కూడా ధర పరంగా ఇబ్బంది ఉండదు అన్న ఆలోచనలో పత్తిని నాటేందుకు భూములను పొతం చేస్తున్నారు. గత పంట తాలూకు పుల్లలను మూడులను ఏరి కుప్పలుగా వేసి తగలబెట్టి దుక్కికి అడ్డం రాకుండా సరి చేస్తున్నారు. ప్రస్తుతం ఎండల సమయంలో దుఃఖిని తినడం వల్ల తెగుళ్ళకు సంబంధించిన అవశేషాలు ఏమైనా ఉంటే ఎండలకు చనిపోతాయని రైతులు దుక్కి దున్నేందుకు పూర్తి ఏర్పాట్లను చేసుకుంటున్నారు.



సెలక పనులు ముందుగా పూర్తి చేసుకుంటాం

వరి పొలాల పని కంటే ముందుగా సేలక పనులను పూర్తి చేసుకుంటాం. వరి మాగాన్ని పనులు ప్రారంభించే నాటికి పత్తి మొక్కల కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటాం అందుకే ముందుగా పత్తి మొదులను ఏరివేసి తగలబెట్టి దుక్కి దున్ని పొతం చేసుకుని ఒకటి రెండు వర్షాలు కురిసిన వెంటనే పత్తి గింజలను నాటుకుంటాం. ఈసారి పత్తి మంచిగా పండి ధర కూడా మంచిగా ఉంటుందన్న ఆశాభావంతో వ్యవసాయానికి ముందుగానే శ్రీకారం చుడుతున్నాం.వరి ధాన్యం కన్నా మెట్ట వ్యవసాయాలకు మంచి లాభం వస్తుంది అందుకని గత రెండు సంవత్సరాలుగా మెట్ట వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇస్తున్నాం.

-అంగోత్ బావ్ సింగ్ బాలాజీ నగర్ రైతు



లబ్ధిదారులు ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పలుగుల గ్రామానికి చెందిన చిట్యాల సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బర్ల కుమార్ జెడ్పీ చైర్మన్‌లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షినీ రాకేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. స్పందించిన జిల్లా పుట్ట మధుకర్ సీఎంవోతో మాట్లాడారు. గురువారం యువనేత పుట్ట శ్రీ హర్ష ద్వారా రూ.లక్ష విలువ గల ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు నిమ్స్ హాస్పిటల్ లో అందజేశారు.



మండలకేంద్రంలో ఆరోగ్య సిబ్బంది పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం పర్యటించారు. మే నెల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున, వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ప్రజలు ఎండలో తిరగొద్దని సూచించారు. పనుల దృష్ట్యా బయటకు వెళ్ళినప్పుడు సూర్యకాంతి శరీరంపై పడకుండా నిండు దుస్తులు ధరించాలన్నారు. తలకు రుమాలు, క్యాప్ ధరించి ఉండాలన్నారు. మలేరియా, లెప్రసీ, శానిటేషన్, గురించి అవగాహనా కలిపించారు. అనంతరం ఓఆర్‌యస్ పాకెట్స్ పంపిణీ చేశారు. హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ స్వామి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ, ఆశ వర్కర్ రుద్ర, శైలజ, మాధవి మల్లేశ్వరి, ప్రజలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక..

అధ్యక్షుడిగా సాయిబాబా, ఉపాధ్యక్షుడిగా రాజిరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా, ఉపాధ్యక్షులుగా చింతల రాజిరెడ్డిని ఏకగ్రీవంగా జర్నలిస్ట్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా కషి చేస్తానన్నారు. తమ ఎన్నికకు సహకరించిన మీడియా మిత్రులకు కతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల కషికి తోడ్పాటునందిస్తాన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ,పలు పార్టీల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని అన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేట పాత సినిమా హాల్ కాలనీకి చెందిన శ్రీరాం కాంతారావు మూడు నెలల క్రితం పక్షవాతంతో మంచానికి పరిమితం కాగా ఆయన కుటుంబానికి శ్రీరాకష్ణ సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు బాడిశ నాగ రమేష్ గురువారం ఆయన కుటుంబాన్ని సందర్శించి 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈస సందర్భంగా నాగ రమేష్ మాట్లాడుతూ కాంతారావును ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించుకోవడానికి చేతిలో డబ్బులు లేని పరిస్థితిలో స్థానికులు శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్‌కు తెలియజేయడంతో స్పందించి వారి కుటుంబాన్ని గురువారం సందర్శించి వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ 5వేల ఆర్థిక సమాయం అందజేసినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన నరెడ్ల నాగలక్ష్మి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.3వేలు అందజేసినట్లు తెలిపారు. శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ చైర్మన్ నూతులకంటి ముకుందం, సోయం ఈశ్వర్, ఎస్కే అలీమ్ పాషా, చిట్యాల శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, మహేష్, చౌలం వేణు, వంశీ, కిరణ్, బోడ ప్రవీణ్ పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను, అగ్ని ప్రమాదంలో ఇండ్లను కోల్పోయిన బాధితులను, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి గురువారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రానికి చెందిన మతురాలు శనిగరపు రాజీరమ్మ ఇటీవల మృతిచెందింది. కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. శాంతినగర్ లో నాలుగు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన దానవేన తిరుపతి చింతకింది దశరథం కుటుంబాలను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని వస్తు సామాగ్రిని అందించాల్సిందిగా కోరారు. గిద్ద ముత్తారం గ్రామంలోని సర్పంచి పోలివైన పోశాలు తల్లి మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందుకు తండా గ్రామాల్లో ఇటీవల మతి చెందిన జంజర్ల నర్సయ్య, కుంట లక్ష్మీ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇటీవల పాముకాటుకు గురైన అడకాని శ్రీనివాస్ రావు ను పలకరించి వైద్యపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటానని అన్నారు. బావ్ సింగ్ పల్లెలో గుజ్జ వీరారావు మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నాయకులు చింతల రమేష్, మాజీ జెడ్పిటిసి కాత్రేవుల సాయిలు జడల్ పేట సర్పంచి కామెడీ రత్నాకర్ రెడ్డి అందుకు తండా సర్పంచి సిద్ధంకి భాస్కర్ నాయకులు జెన్నె యుగంధర్ పువ్వాటి హరికష్ణ కన్నబోయిన అశోక్ గురుకుంట్ల కిరణ్ ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్ కోడెల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధిలోని సురారం గ్రామానికి చెందిన అనగంటి సమ్మయ్య ఇటీవల మరణించగా వారి 11 వ రోజుగురువారం కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పీఏసీఎస్ చైర్మెన్ చల్లా తరుపతిరెడ్డి పరామర్శించారు. అనంతరం కుదురు పల్లి గ్రామానికి చెందిన సల్ల చిన్నక్క మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, చల్ల సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని కేశవ పూర్ గ్రామానికి చెందిన కోడారి పర్వతాలు, ఇదే గ్రామానికి చెందిన దేవ నందుల లక్ష్మి ఇటీవలమరణించగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క గురువారం పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖబీర్, పచ్చిమట్ల రాంబాబు తోట భద్రయ్య,ప్రభాకర్ రెడ్డి, గంద్ర బాబురావు,భిక్షపతి ఏళ్లస్వామి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన అసంపల్లి సమ్మక్క కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా పిఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి స్పందించి హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సమ్మక్కకు వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా రామచంద్రరావు

నవతెలంగాణ-టేకుమట్ల

బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన దుగ్యాల రామచంద్ర రావు ను రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

ప్రజా సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో రూ.20లక్షలతో మంజూరైన నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను అన్ని విధాలుగా అభివద్ధి పరుస్తున్నాడని అన్నారు. అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని ప్రజలకు అందుబాటులోకి



తీసుకొస్తున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హెల్త్ సబ్ సెంటర్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. పల్లె దావకాన లో భాగంగా ఏర్పాటు చేస్తున్న హెల్త్ సెంటర్లో డాక్టరు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు రోగులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. వీలైనంత తొందరలో భవనాన్ని పూర్తిచేసి ప్రజలకు వైద్యాన్ని అందించేలా కషి చేయాలని కోరారు ప్రజలు ఈ పల్లె దవాఖానను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య ప్రధాన కార్యదర్శి రాజేందర్ గ్రామ సర్పంచి కర్రె మంజుల అశోక్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

నవతెలంగాణ-టేకుమట్ల

మండల అభివృద్ధికి అధికారులందరూ పాటుపడాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రామకష్టాపూర్ టి గ్రామంలో గల ఎమ్మార్సీ భవనంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో గత మూడు నెలల కాలంలో ఆయా శాఖల ద్వారా జరిగిన పనులను చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు సక్రమంగా ఉండటం లేదని, రైతులకు పంటలపై, పంటల సాగుపై తగు సూచనలు సలహాలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతనంగా ఏర్పడిన మండల అభివృద్ధికి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తే తప్ప అభివృద్ధి జరగదన్నారు. అధికారులందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాల్లో నిర్మించిన రైతు వేదిక భవనాల్లో అందుబాటులో ఉంటూ రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. మండలంలో వైద్యశాఖ పనితీరు చాలా బాగుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంను వైద్య అధికారులతో పాటుగా, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు భాగస్వాములై మండలంలో విజయవంతం చేయడం జరిగిందన్నారు. వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే డెలివరీలు చేయాలని సంబంధిత డాక్టర్ కు సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివద్ధి రాష్ట్రంలో జరుగుతున్నదని, పట్టణాలకు దీటుగా పల్లెలో అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జూన్ 2 నుండి మండలంలో జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఆయా శాఖల అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆశాజ్యోతి తన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నందుకు సన్మానించారు. బాలల సంక్షేమ అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా గ్రామ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి, ఐకెపి, సభ్యులు చూడాలన్నారు. వైస్ ఎంపీపీ ఐలయ్య, సర్పంచులు నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, చదువు మధురా మహేందర్ రెడ్డి, పొన్నం కోమల చంద్రయ్య, కందుల విజయ దేవేందర్, నామని రాజేందర్, ఉద్దామారి మహేష్, పండుగ శ్రీనివాస్, సర్వేశం, ఎంపీటీసీలు సంగి రవి, పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, ఎంపీ ఓ సురేష్, ఎంఈఓ కొడపాక రఘుపతి, విద్యుత్ ఏఈ మణిదీప్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు ప్రభాకర్, అమరేందర్ రెడ్డి, పిఆర్ ఏఈ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

11 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపే అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలి

ఎమ్మెల్యే సీతక్కకు ఆదివాసీ జాక్ వినతి

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 11 బీసీ కులాలను కలిపే తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడిలో భాగంగా గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎమ్మెల్యే సీతక్క కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యంత వెనుక బాటుకు గురైన వారిలో మేము ఒకరం ఎస్టీ జాబితాలో 11 బీసీ కులాలను చేర్చడం మూలాన విద్య,,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాల్లో రిజర్వేష్ల కు దూరమై సంస్కృతి సంప్రదాయాలు,జీవన విధానం కనుమరుగై పోతాయని వెనుకబడిన వారిని వెనకకి నెట్టే కుట్రను రాష్ట్ర ప్రభుత్వం వేనక్కి తీసుకోవాలని రాబోయే అసెంబ్లీలో ఈ విషయంపై తన గొంతు వినిపిస్తనని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రవణ్,మాన్య సీమ నాయకులు గొప్ప వీరయ్యతుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కష్ణముద్ద బోయిన రవి, మల్లెల రామ్, రామరావు, సురేష్, సర్వేశ్, బాలరాజు, శ్రవణ్ విష్ణుమూర్తితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ముంజాల సాయిశ్రీకి తస్లీమా సత్కారం

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన ఉద్యమ కారుడు ముంజల బిక్షపతి కూతురు సాయిశ్రీని ములుగు, భూపాలపల్లి జిల్లాల అధికారి తస్లీమా మమ్మద్ గురువారం బిక్షపతి నివాసంలో ఘనంగా సన్మానించినారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని కష్టపడి ఉద్యోగం సంపాదించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ప్రణాళికతో పట్టుదలతో చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా కూడిన విద్యను అభ్యసించాలని, ఉన్నత స్థాయికి రావడానికి ఉన్నత చదువులు చదువుకోవడానికి పేదరికం అడ్డు కాదని అన్నారు. జూన్ 2 నుండి జరిగే తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో ఉద్యమకారుడైన బిక్షపతి గౌడ్‌ను గుర్తించి ఆదుకోవాలని అన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-టేకుమట్ల



విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా ముందుండాలని స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం కప్ టోర్నమెంట్‌లో మండలంలోని పలువురు విద్యార్థులు జిల్లాస్థాయిలో విజేతలుగా గెలుపొంది మండల పేరును జిల్లాలో నిలబెట్టినం దుకు సన్మానించారు. రాష్ట్రస్థాయిలో కూడా నూతనంగా ఏర్పడిన టేకుమట్ల మండలాన్ని గుర్తింపు తేవాలని సూచించారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో యోగా మహెూత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కేటీపీపి సీఈ సిద్దయ్య. అన్నారు. గురువారం కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో కేంద్ర సంస్కతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యోగ మహెూత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో 160 దేశాల్లో విస్తరించిందన్నారు. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. యోగ వల్ల ఆరోగ్య సమస్యలు తీరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల దఢమైన ఆరోగ్యాన్ని కలిగి ఉండగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ పివి రమణ. ఎస్ ఈ సిరి. సునీత సిద్దయ్య. ప్రకాష్. ముత్యాలరావు. మురళీమోహన్. రామకష్ణ. యోగ టీం విష్ణు. అరుణ్. నరేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మక్కలకు మద్ధతు ధర పొందాలి

ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మార్క్ఫెడ్ ద్వారా రైతులు మక్కలకు మద్దతు ధర పొందాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మండలంలోని ఇరవెన్ను గ్రామంలో టీఎస్ మార్క్ఫెడ్ ద్వారా(ఒడిసి ఎమ్మెస్) ఆధ్వర్యంలో గురువారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.1,962 చొప్పున పొందవచ్చు అన్నారు. రైతులు జనగామ, వరంగల్లు మార్కెట్ కోసం వెళ్లి ఇబ్బంది పడకుండ స్థానికంగా రైతులకు అందుబాటు ఉండాలన్న లక్ష్యంతో మార్క్ఫెడ్ వారు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ప్రభుత్వ ప్రతినిధి మధుబాబు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి లొంక శ్రీశైలం, ఏఈఓ బి శ్రావణి, ఎల్ల రాయిని తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, సర్పంచ్ ముసుకు నిర్మల, ఎంపిటిసి కోడిశాల యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ పులి ప్రభాకర్ , ఆదర్శ రైతు గోనె వెంకన్న, గోపాలమిత్ర ఏనుగు వెంకటరెడ్డి , లొంక శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.





క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాల్ పల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ధనసరి.శ్రీ రామ్ ఆదేశానుసారంగా అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో సూరారం ఆరోగ్య ఉప కేంద్రం పరిధి రాపల్లికోట గ్రామపంచాయితి సర్పంచ్ కాటవేని రాజక్క అధ్యక్షతన గురువారం రాపల్లి కోట గ్రామంలో క్షయ వ్యాధి పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2 వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రి వేళలలో జ్వరం వంటి లక్షణాలు ఉంటే తెమడ పరీక్ష చేపించుకోవాలన్నారు. క్షయ వ్యాధిగా నిర్ధారణ అయితే, ఆ వ్యాధి గ్రస్తునికి 6 నెలల వరకు ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నారు. 6 నెలలో వ్యాధి గ్రస్తునికి ప్రతి నెల రూ.500 చొప్పున 6 నెలలకు గాను రూ.3000 పారితోషికంగా వారి బ్యాంక్ ఖాతా లోనే జమచేస్తారన్నారు. వడదెబ్బపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కాటవేన రాజక్క, సమ్మయ్య, సత్య నారాయణ, హెల్త్ అసిస్టెంటు శైలజ. ఏయన్‌యం రాజు, పంచాయితీ సెక్రెటరీ గుండాల.లావణ్య వేల్పుల.సురేష్ వార్డ్ మెంబర్ సభ్యులు శ్రీదేవి అంగన్ వాడి టీచం పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాలలో జూనియర్ కళాశాల ప్రతిభ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం విడుదలైన 2023 ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ చాటారు.కళాశాలలో చదివిన నలుగురు విద్యార్థులు మంచి ర్యాంకును సాధించినట్లుగా కళాశాల ప్రిన్స్‌పాల్, భూపాలపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి దేవరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కళాశాలలో ప్రవేశం పొందిన నాటి నుండే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూఇంటర్‌లో అత్యధిక మార్కులు రావడానికి కృషి చేయడం జరిగిందన్నారు. తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ సంస్థ ద్వారా కళాశాలలో పనిచేస్తున్న అధ్యా పకుల సౌజన్యంతో ఎంసెట్‌లో విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ ర్యాంకులు పొందడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఏఎమ్మార్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులకు, ర్యాంకు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసినటువంటి విద్యార్థులు అందరు కూడా దగ్గరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడి చెర్లలో ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఎంసెట్‌లో తాడబోయిన దివ్యశ్రీ 53,969, పులిపాక విన్యశ్రీ 71,912, బండి సన్నీ 95,966, తోకల రాహుల్ 1,51541ర్యాంక్ సాధించారు.



కొనసాగుతున్న పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు స్వీయ పర్యవేక్షణలో స్వచ్ఛ గ్రామం కోసం పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది. 19వ రోజు గురువారం దుబ్బగూడెం లక్ష్మీ ప్రసాద్ ఇంటి నుండి రజక వాడ మీదుగా పోచమ్మ వాడ వరకు పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.ఆదర్శ గ్రామం చేయాలంటే మొదటగా పరిశుభ్రతలో ముందడుగు వేయాలని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవ నినాదం లాంటిదని, పర్యావరణం పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం రావాల్సిఉండని అన్నారు.చెత్తను డ్రైనేజీలో వేయద్దని, ఇబ్బందులకు గురికావద్దని అన్నారు.అపరిశుభ్రత పరిసరాలు, చెత్త వ్యర్థాలు దోమల వృద్ధికి కేంద్రాలని అన్నారు. చెత్త లేని గ్రామమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,పారిశుధ్య కార్మికులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల నడవడిక తల్లిదండ్రులదే బాధ్యత



నవతెలంగాణ-నెక్కొండరూరల్
బాల బాలికల నడవడిక చిన్న వయసులోనే తల్లిదండ్రులు సమగ్రంగా బాధ్యత తీసుకుంటే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసినవారవుతారని అలంకానిపేట సర్పంచి మాదాసు అనంతలక్ష్మి రవి అన్నారు. మండలంలోని అలంఖానిపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో చైల్డ్ లైన్, గ్రామ పంచాయతీ, గ్రామస్తులు, తల్లిదండ్రులతో కలిసి బాలల పరిరక్షణపై గురువారం చర్చించారు. కార్యక్రమంలో కార్యదర్శి మ ధు, వార్డు సభ్యులు చీకటి యాకలక్ష్మి ఉపేందర్, రాహుల్, చైల్డ్ లైన్ మండల కోఆర్డినేటర్ మమతా,ప్రశాంతి ఏఎన్ఎం సుజాత, ఆశావర్కర్లు శైలజ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ సాధన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాయపర్తి
రెడ్డి కార్పొరేషన్ సాధనకై గురువారం మండలంలోని మైలారం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు రెడ్డి సంఘం సోదరులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పడడం వలన పేద విద్యార్థులకు, నిరుపేద రెడ్డి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి, మైలారం రెడ్డి సంఘం అధ్యక్షుడు పైడిపల్లి భీమా రెడ్డి, గ్రామ సర్పంచ్ సుమతి యాదవరెడ్డి, మండల కో-ఆర్డినేటర్ గోవర్ధన్‌రెడ్డి, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్
టీఎస్ బిపాస్ నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. బల్దియా పరిధిలోని పలు బహుళ అంతస్తుల నిర్మాణాల అనుమతి కోసం దరఖాస్తులను స్వీకరించిన నేపథ్యంలో కమీషనర్ అయా ప్రాంతాల స్థలాలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫాతిమా జంక్షన్ ప్రాంతంలో ఎన్ఐటి ఎదురుగా గల చైతన్యపురి ప్రాంతంలో బహుళ నిర్మాణస్థలాన్ని కమిషనర్ పరిశీలించారు.అనంతరం కాజీపేట దర్గా ప్రాంతంలో బహుళార్థక భవననిర్మాణ అనుమతి కోసం ఆక్యుపెన్సీ ధ్రువపత్రాలకై కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ బషీర్, సుష్మా పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులో గిరిజన విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హన్మకొండ



గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో గిరిజన విద్యార్థులు అసాధారణ ప్రతిభ చూపారని వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల స్పోర్ట్స్ ఆఫీసర్ ఎ.కిస్టు తెలిపారు. గురువారం హనుమకొండ జీఎన్ఎస్ స్టేడియంలో విద్యార్థులకు అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కష్ణ మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు మే 5 నుండి 24 వరకు జెఎన్ఎస్ స్టేడియంలో ఏడు క్రీడాంశాల్లో కబడ్డీ,బాస్కెట్‌బాల్ , వాలీబాల్, కుస్తీ, టేక్వాండో, బాక్సింగ్, అథ్లెటిక్స్‌లకు 70 మంది బాలురు 70 మంది బాలికలు హాజరయ్యారని ఈ కోచింగ్ క్యాంపు డివైఎస్ఓ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ జరిగిందని ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ హనుమకొండ, జనగామ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి : కిసాన్ కాంగ్రెస్



నవతెలంగాణ-పర్వతగిరి
జిల్లాలోని ధాన్యం మొక్క జొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న గోస ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు కనిపించడం లేదని, కనీసం అధికారులు అయినా వారి నిర్లక్ష్యాన్ని వీడాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని వంచనగిరి క్రాస్‌రోడ్డు కోట మైసమ్మ గుడి వద్ద మొక్కజొన్న రైతులతో కలిసి గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిర్వహించి మూడు రోజుల నుంచి రైతులు ఎదురుచూసి చివరికి ట్రాక్టర్లలో వంచనగిరి గోదాం వద్దకు తీసుకువస్తే కనీసం వాటిని అన్లోడ్ చేయకపోవడం విచారకరమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోసైతం గత ఐదురోజుల నుండి వడ్ల కాంటాలు నిర్వహించడం లేదని, లారీలులేవని సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రులు,ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని ధాన్యం, మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పాము కాటుతో మహిళ మృతి



నవతెలంగాణ-రాయపర్తి
పాముకాటుతో మహిళమృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికుల కథనం మేరకు కొండూరు గ్రామానికి చెందిన పూస చంద్రకళ (43) వ్యవసాయ కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. గత మంగళవారం మాదిరిగానే పచ్చి మిరపకాయలు వేరేందు వెళ్లగా పాముకాటు వేసింది. దాంతో కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త శ్రీను, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎంసెట్‌లో ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పర్వతగిరి
రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదలైన ఎంసెట్ 2023 ఫలితాలలో మండలం లోని కల్లెడ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో జంగ రచన 17,269 ర్యాంకు, బి.శిరీష 26,592 ర్యాంకు, అగికల్చర్ విభాగంలో బి.స్వాతి 14,225 ర్యాంకు, వి.ఉజ్వల 16,295 ర్యాంకు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్‌రాజు, యాకాంబ్రం,రమేష్, శ్రీలత, శ్రీరామమూర్తి, బిక్షపతి, సత్యనారాయణ మైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మౌనిక విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంసెట్లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థి



నవతెలంగాణ-చెన్నారావుపేట
మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలోని ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అండెం స్వరూపరాణి -కర్ణాకర్ రెడ్డి దంపతుల కుమారుడు రితీష్ రెడ్డి గురువారం ప్రకటించిన ఎంసెట్ పరీక్షా ఫలితాల్లో 160మార్కులకుగాను 105.34 సాధించి 1366 వ ర్యాంకును సాధించారు. అలాగే ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 984 సాధించడం జరిగింది. అలా అదే విధంగా జేఈఈ మెయిన్స్ 97.45శాతం మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి లతోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

నలుగురు బ్యాండ్ వాయిద్యకారుల అరెస్టు

బ్యాండ్ వాయిద్య పరికరాల సీజ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
అర్ధరాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే రీతిలో పెద్ద శబ్దాలతో బ్యాండ్ వాయిద్యాలను వాయిస్తున్న నలుగురు వాయిద్యకారులపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసారు. గత అర్ధరాత్రి 1.30 సమయంలో ప్రజలకు ఇబ్బందికరమైన రీతిలో పెద్ద శబ్దలతో బ్యాండ్ వాయిద్యాలు వాయిస్తున్నట్లుగా సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాజ్పేయ్ కాలనీ నుండి డయల్ 100కు సమాచారం రావడంతో సుబేదారి పెట్రోలింగ్ సిబ్బంది వాజ్పాయ్ కాలనీకి చేరుకోని శబ్దకాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్న నలుగురు బ్యాండ్ వాయిద్యకారులను అదుపులోకి తీసుకోని బ్యాండ్ వాయిద్యాలను సీజ్ చేసారు. పెట్రోలింగ్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నలుగురు బ్యాండ్ వాయిద్యకారులపై సుబేదారి పోలీసులు గురువారం రోజు కేసు నమోదు చేసి నక్క రాంభీ, యం.డి నూరుద్దీన్, కొండపర్తి విష్ణు, బండారి వెంకటేష్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.
ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా అర్ధరాత్రి 12 గంటల తరువాత డీజె, ఆర్కెస్ట్రా, బ్యాండ్ వాయిద్యాలను వాయించడం నేరం అని ఇందు కు గత కొద్ది రోజుల క్రితం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ పత్రికా ప్రకటన ఇవ్వడంతో పాటు సంబంధిత యజమానులతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమయ పాలన పాటించాల్సిందిగా తెలియజేసారని సుబేదారి ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తు కార్మికవర్గ ఐక్యతను సాధిద్దాం

సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి



నవతెలంగాణ-మట్టెవాడ
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో తొమ్మి దేళ్లగా సరళీకత ఆర్థిక విధానాలతో దూకుడుగా వ్యవహరిస్తు కార్మికచట్టాలను కాలరాస్తుందని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉర్సుగుట్ట ఆర్ఎస్‌భవన్ కార్యాలయంలో ఎం.సాగర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి హాజరై మాట్లాడారు. సంఘటిత అసంఘటిత రంగంలో ఉద్యోగులు, కార్మికుల జాతీయసమ్మెలు రాష్ట్ర వ్యాప్తపోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయన్నారు. ఈ వ్యతిరేకత మరింత పెరిగే అవకాశంఉందని 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదనే భయంతో కార్మిక వర్గ ఐక్యతను పక్కదారి పట్టించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. మతాన్ని రాజకీయ స్వార్ధం కోసం దుర్వినియోగం చేస్తూ కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలు ఎండగడుతూ సీఐటీయూ జాతీయ కమిటీ మతోన్మాద వ్యతిరేక క్యాంపెనుకు పిలుపునిచ్చింది అందులో భాగంగానే వరంగల్ జిల్లాలో ఉన్న కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా కార్మిక ఐక్యతను సాధించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కూరుకుపోయి అభివృద్ధి కుంటుపడి కార్మికుల శ్రమదోపిడి బాగా పెరిగిందన్నారు. పెట్టుబడుదారుల లాభాలు ఘనంగా పెరిగిపోయాయని మోడీ పాలనలో దేశ ఆర్థికవ్యవస్థ తిరోగమనంలో కొనసాగుతు న్నదని ద్రవ్యోల్బణం పెరిగి కొనుగోలుశక్తిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.
దేశ ఆర్థిక సౌభ్రాతృత్వం, స్వావలంభనకు ముప్పువాటిల్లుతుందని అందుకోసమే బీజేపీ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించడం నేషనల్ మానిటేషన్ కార్పొరేట్ శక్తుల ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం, ఎల్ఐసీ, బ్యాంకింగ్‌రంగం, ఆర్థిక సంస్థలను బలహీనపరచడం రైల్వేలు, పోర్టులు, బొగ్గు గనులు, టెలికాం, విద్యుత్తు, నేషనల్ హైవేలు , పెట్రోలియం కంపెనీలు, భూములు, స్టీల్ ప్లాంట్లు ప్రభుత్వ రంగ గోదాములు, కీలక రంగాలు అన్నిటిని కూడా ఆస్తులను తాకట్టుపెట్టి ప్రభుత్వానికి ఆదాయం లేకుండా నిరుద్యోగం పెంచే విధంగా బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు.
కులాలు, మతాలపేరుతో మతచిచ్చు లు పెడుతూ కార్మిక వర్గాన్ని, ప్రజల్ని ఐక్యంగా లేకుండా చేస్తూ ఉద్రిక్తలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. తద్వారా భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో దేశం అబాసుపాలైందన్నారు. ఒక పక్కన ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కోసం అనుకూలంగా చట్టాలను తిరగరాసిన పరిస్థితి ఉందన్నారు. ధరలు ఆకాశంలో అంటుతున్న నిరుద్యోగం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న అందుకోసమే బీజేపీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు అనుసరిస్తుంది అందుకోసం పెద్దఎత్తున కార్మిక ఐక్యంగా ఉండి ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఆఫీస్ బేరర్ ఆక్కనపల్లి యాదగిరి, రాధిక, మీర్ షాజియా, గున్నాల ప్రభాకర్, ఓదెలు, దివ్య కిరణ్, మహబూబ్, సదానందం, రమేష్, రవీందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరు లు పాల్గొన్నారు.

ఉద్యమాలకు ఊపిరి కళాకారులే

అర్హులైన కళాకారులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే, సీపీఐ నాయకులు పోతరాజు సారయ్య



నవతెలంగాణ-హన్మకొండ
ఉద్యమాలకు ఊపిరి కళాకారులే అని రాష్ట్రంలో అర్హత కలిగిన కళాకారులను గుర్తించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. గురువారం హనుమకొండ చౌరస్తా బీఆర్.భగవాన్‌దాస్ కూడలిలో ఐపీటీఏ 80వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే పోతారాజు సారయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించినదుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను చైతన్యపరిచే ఘనత కేవలం కళాకారులకే దక్కిందన్నారు. స్వాతంత్రం తెచ్చినటువంటి ఘనత ముఖ్య పాత్ర కళాకారులకే దక్కుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారులు కాలుకు గజ్జకట్టి గొంగడి వేసుకొని ప్రజలను చైతన్యవంతులు చేస్తూ సాయుధ పోరాటంలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న కళాకారుల పాత్రగణనీయమైందని ఆయనపేర్కొన్నారు.
మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేసి, తిండి తిప్పలు, నీళ్ల లేకున్నా గొంతుఎండి పోతున్నా ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ఆటపాటల ధూంధాం కార్యక్రమాలతో తెలంగాణ ఐలో కీలకపా త్రులై తెలంగాణ సాధించి పెట్టింది కళాకారులేనన్నారు, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు చిన్న చూపు చూస్తూ అరాకొరగా కేవలం 500 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి తెలంగాణ వ్యాప్తంగా నిజమైన కళాకారులను గుర్తించకుండా రోడ్డున పడేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని ఆయన ఏద్దేవా చేశారు.
ఇప్పటికైనా నిజమైన కళాకారులను గుర్తించి ఉద్యోగాలు కల్పించాలని, అదేవిదంగా ఉద్యమాలకు ఊపిరి అయినా కళాకారుల కుటుంబాలను, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కళాకారులకు హెల్త్ కార్డులు, బస్సుపాసులు, అర్హులైన కళాకారులకు రూ.10 వేల పింఛను, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే అమలు చేసి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి, తెలంగాణ ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా కార్యదర్శి కొట్టేపాక రవి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, అంబి సాంబయ్య అమతయ్య , రాజేందర్, పల్లె రామరాజారవు, అనూష, శిరీష, సరిత ,గుడికందుల శివకుమార్, రెంటాల దేవా, గోపి, గణపురం అనూష, అయిలయ్య, భూషణం, సీపీఐ నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

కడిపికొండ దళితుల భూమిని దళితులకే కేటాయించాలి



నవతెలంగాణ-కాజీపేట
కాజీపేట మండలం కడిపికొండ సర్వేనెంబర్ 366లో దళితులకు ఇచ్చినటువంటి పంచరాయి భూమిని రాష్ట్ర ప్రభుత్వం టీఎన్జీవోస్ లకు కేటాయించడం సరికాదని, అట్టి భూమిని దళితులకే కేటాయించాలని గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనితరంజిత్ అన్నారు. కడిపికొండ సర్వే నెంబర్ 366లో 1974లో దళితులకు ఇచ్చిన పంచరాయి భూమిని రాష్ట్ర ప్రభుత్వం టీఎన్జీవో లకు కేటాయించడాన్ని నిరసిస్తూ గురువారం కడిపికొండ ప్రధాన రహదారి వద్ద కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ ఆధ్వర్యంలో గ్రామ దళితులు, బీజేపీ నాయకులు నిరసన దీక్షచేపట్టారు. అనంతరం ప్రధాన రహదారిపై నిరసనకుదిగారు. ఈ సందర్భంగా అనిత రంజిత్ మాట్లాడుతూ 1994 లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం 32ఎకరాల భూమిని కడిపికొండ లో ఉన్నటువంటి 64 దళిత కుటుంబాలకు పంచరాయి భూమిని కేటాయించడం జరిగింది. అట్టి భూమిని దళితులు సాగు చేసుకుంటూ వారిబతుకులు వెల్లదిస్తూ వస్తుండగా స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, నాటి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ టీఎన్జీవోస్ నాయకులకు 32 ఎకరాల దళితుల భూమిని టి ఎన్జీవోస్ నాయకులకు ధారా దత్తం చేయడం చేయడం జరిగిందన్నారు.
ఇట్టి విషయాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుల దష్టికి దళిత వర్గాలు తీసుకురాగా వారికి మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో దళితుల భూమి మీద దళితులకే కేటాయించాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చొరవ తీసుకొని సమస్యగా పరిష్కరించకపోతే రానున్నరోజుల్లో బీజేపీ దళితుల కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి దళితుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, 45వ డివిజన్ అధ్యక్షులు చెన్నబోయిన శివకుమార్, దళితమోర్చా రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బండి సాంబయ్యయాదవ్, జిల్లా నాయకులు ఎల్కతుర్తి మండల ఇంచార్జి పొనగోటి వెంకట్‌రావు, జిల్లా నాయకులు గడ్డం మహేందర్, బిల్లా యాదవరెడ్డి, నాయిని కుమార్, టాటచారి, నిఖిల్ రావు,గడ్డం కిరణ్, కడిపికొండ దళిత సంఘం నాయకులు బస్కే రవి, వెంకట్ రెడ్డి, నాగరాజు, రాజయ్య, బస్కే లక్ష్మి, బస్కే భాగ్య, రత్నకుమారి, కడిపికొండ దళిత కుటుంబాల లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

ధాన్యం తరలించాలని రోడ్డెక్కిన అన్నదాతలు





నవతెలంగాణ-చెన్నారావుపేట
తేమ, తాలు పేరుతో ఇష్టా రితిన కోత పెడుతున్నారని తూకం వేసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించడంలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు మబ్బుల భయంతో రోడ్డెక్కారు. గురువారం మండల పరిధిలోని నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారిపై అన్నదాతలు ఆందోళన చేశారు. 20 రోజుల నుండి ధాన్యాన్ని ఆరబోసుకొని కల్లాల్లో కాంటాలు, గన్నీ సంచుల కొరకు ఎదురు చూస్తుంటే లారీలు ధాన్యాన్ని తీసుకెళ్లడానికి ఎందుకు ఉండవు అని ప్రశ్నించారు. రైస్ మిల్లర్లు తరుగు పేరుతో తూకంలో అడ్డగోలుగా కోత పెడుతున్నారని రైతులు ధర్నా చేపట్టారు. వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సొసైటీ డైరెక్టర్ బాధావత్ గోపి మాట్లాడుతూ తాలు తేమ వంటి కారణాలు చూపి బస్తాకు నాలుగు ఐదు కిలోలు వరకు కోత పెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలకు మంట పెట్టి నిరసన చేపట్టారు. రైతుల ఆందోళనలతో ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి దీంతో స్థానిక ఎస్సై తోట మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించి ఆందోళన విరమింప చేశారు.

హఠాత్తుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కాన్వాయ్

తూకం వేసిన వరి ధాన్యాన్ని తరలించడం లేదని మండల పరిధిలోని అన్నదాతలు ప్రధాన రహదారిపై బైఠాయించారు. అటువైపుగా వెళతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాన్వాయ్ రైతులను గమనించి ఘటన స్థలానికి వచ్చి వారి సమస్యలు అడగడంతో బార్దన్, కాంటాల, లారీలు, మిల్లర్ల తరుగు సమస్య ఉందని రైతులు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులు వాహనాల ఖర్చులతో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకోవచ్చని సూచించి రైతులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బార్దాన్ మేమే కొనుక్కున్నాం : కుసంసోతు సుజాత, రైతు



కళ్ళల్లో వడ్లు పోసి 20 రోజులు అవుతుంది సంఘం వాళ్లు బార్దన్ లేదనడంతో పట్నం పోయి మా ఆయన 400 బస్తాలు బ్లాకులో కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళా రైతు అన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో శివాని విశ్వరూపం



నవతెలంగాణ-హన్మకొండ
గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యా సంస్థలు ధీటుగా ఫలితాలు సాధిస్తూ గురువారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో శివాని విద్యాసంస్థల విద్యార్థులు తమ సత్తాచాటారని శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. గురువారం ఎంసెట్ ఫలితాలు విడుదల సందర్భంగా హనుమకొండ శివానిజూనియర్ కాలేజీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అతి సాధారణ విద్యార్థులను మా కళాశాలలో చేర్చుకొని వారిచే అసాధారణ ఫలితాలను సాధించడమే మా లక్ష్యం అని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు ధీటుగా ఈరోజు ఎంసెట్ ఫలితాల్లో శివాని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సంవత్సరం ఎంసెట్ ఫలితాల్లో ఆకునూరి సుస్మిత 1559, మందహారిక 3186, భవాని వెనుగల 3307, కొంగడ రిషిత 3867, సర్దానా అనుహియా 5047, కార్తీక్ 5775, బియ్యాల ప్రణతి 7483, లంకల కళ్యాణి 7506, నేతాపత్ ప్రదీప్ 8537, పులి సౌమ్య 8589, బురగాని సింధూజ 8678, బండి కావ్య శ్రీ 9035, నర్మెట అర్చన 9162, బొంత అశోక్ 9767, పిట్టలరాకేష్ 10005, బూర లక్ష్మీ ప్రసన్న 10029, గుగ్గిళ్ళ సాయి జోష్మిత 10815 లతో పాటు 20 వేల లోపు ర్యాంకులు 40 మంది సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ స్వామి, ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్ రమేష్, ఏ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్ రెడ్డి అభినందించారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వ కృషి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ
తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు కషి చేస్తుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో స్టేషన్ రోడ్డులోని బాపూజీ కమ్యూనిటీ హాల్ లో గురువారం జరిగిన టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు తగిన శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళల కోసం దేశాయిపేటలో నాలుగు కోట్లతో నిర్మిస్తున్న మహిళా కార్మికభవనం పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. ఈ భవనం మహిళలకు శిక్షణ కేంద్రం గాను మరియు ఇతర అవసరా లకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వచ్చే ఏడాదిలో నియోజకవర్గాన్ని ఐటి కేంద్రంగా నిలిపి ఉపాధిపొందే విధంగా బాటలు వేస్తామన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న 24అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలో అందుబాటులోకి వస్తుందని దీనివల్ల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు 2500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, జెడ్ ఆర్ సి సి మెంబర్ చింతాకుల సునీల్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక యాకూబ్, సిరి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ పరికి సుధాకర్ మహిళా ప్రోగ్రాం జిల్లా అధికారి జయ, వికలాంగుల ఫోరమ్ అధ్యక్షుడు అంబటిరాజేందర్, ఆర్పీ అధ్యక్షులు ధనలక్ష్మి, సత్యానంద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతి !

పైపులైను మరమ్మతుల కోసం తవ్విన సీసీ రోడ్లు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని జీపీ సిబ్బంది



నవతెలంగాణ-శాయంపేట
గ్రామపంచాయతీ నిర్మించిన పైపు లైను లీకేజీలు కావడంతో సీసీ రోడ్డు కటింగ్ చేసి పైప్లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు. ఆరు రోజులు గడుస్తున్న ఆ పనుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహన దారులు ఆదమరిచి వెళ్తే ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పైపులైను లీకేజీ కావడంతో జిపి సిబ్బంది సిసి రోడ్డు కటింగ్‌చేసి పైపులైను పనులను గత ఆరురోజుల నుండి మరమ్మతు పనులు చేపడుతున్నారు. పెద్ద పైపులైను కావడంతో మరమ్మత్తు కోసం ములుగు నుండి సిబ్బందిని రప్పించి కాంక్రీట్‌తో మరమ్మతు పనులు పూర్తిచేశారు. అయినప్పటికీ ఆ పనుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ప్రధాన రహదారిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు అందులో పడి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డిని వివరణ కోరగా ఆరు రోజుల క్రితం పైపులైను లీకేజీ కావడంతో మరమ్మతుల కోసం పనులు ప్రారంభించామని, పెద్ద పైపులు కావడంతో ములుగు నుండి సిబ్బందిని రప్పించి మరమ్మత్తు పూర్తి చేశామని, నీటిసరఫరా ప్రారంభించాక లీకేజీ లు లేనట్లయితే మట్టితో పూడ్చివేస్తామని తెలిపారు. ఏదిఏమైనా మరమ్మత్తు పనులు చేసే ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు చేసి ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి



నవతెలంగాణ-పెద్దవంగర

నేడు మండల కేంద్రంలోని సాయిగార్డెన్స్, పోచంపల్లి గ్రామాల్లో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బొమ్మకల్లు, చిట్యాల, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం ఎంపీటీసీల పరిధి లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ము ఖ్య అతిథిగా హాజరవుతున్నారని, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఫౌంటెన్లను పరిశుభ్రంగా ఉంచాలి : చైర్మన్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ ప్రధాన కూడలిలో నిర్మించిన నీటి ఫౌంటెన్లను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు గురువారం మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద జంక్షన్‌వద్ద ఏర్పాటు చేసిన ఫౌం టెన్ లో జరుగుతున్న పరిశుభ్రత పనులు పరిశీలించి మాట్లాడారు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఫౌంటెన్‌లో మొక్కలు నాటాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ అధికారులు క్రాంతి, కౌశిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూరు



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రెండు కిలోలగంజాయి, ఒక స్కూటీ స్వాధీనపరు చుకున్నారు. స్థానిక సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం అన్నారం వెళ్లే రోడ్డులో ఎస్సై రాంజీనాయక్ తన సిబ్బందితో వాహన తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వెంటాడి వారిని పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద ఉన్న బ్యాగులో ఒకకేజీ గంజాయి, వారు నడుపుతున్న స్కూటీ లో ఒక కిలో గంజాయి లభించిందని తెలిపారు. స్థానిక తహసిల్దార్ సమక్షంలో రూ.పదివేల విలువచేసే గంజాయిని, రూ.70 వేల విలువ చేసే ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరచుకొని, ఎస్సై రాంజీ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పాకాల కొత్తగూడకు చెందిన విద్యార్థి కొమ్ము అజయ్ (19), ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న రావులపల్లి భార్గవ్ (21) లను అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు పంపినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. కేసు దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

గో ఆధారిత వ్యవసాయం ఎంతో మేలు

టీజీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-పెద్దవంగర



రసాయన ఎరువులు, పురుగుల మందులకు బదులుగా, గో ఆధారిత వ్యవసాయం ఎంతో మేలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. గురువారం అవుతాపురం గ్రామంలోని రైతులకు మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ తో కలిసి ఉచితంగా లేగదూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ఎరువులు వాడటం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. దీర్ఘకాలం ఆరోగ్యంగాఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చే యాలని సూచించారు. రసాయనిక ఎరువులతో భూమిలో సారం తగ్గి పంట దిగుబడి రాదని పేర్కొన్నారు. ఆవు మూత్రం, పేడతో జీవామృతం, కషాయాలు తయారు చేసుకుని వ్యవసాయం చేసుకోవచ్చని సూచించారు.మూగ, సన్నజీవాల మరణాల రేటును తగ్గించే లక్ష్యంతో '108 అంబులెన్స్' తరహాలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మొబైల్ అంబులేటరీ క్లినిక్స్‌ను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గంరోజా,గోశాలప్రతినిధి కిరణ్,రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని ఆహ్వానించక పోవడం దుర్మార్గపు చర్య

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం



భారత అత్యున్నతమైన పార్లమెంట్ భవనాన్ని దేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకుండా ప్రారంభోత్సవం చేయడానికి ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న ప్రయత్నాన్ని సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తోందని, ఈ చర్య ప్రధాని మోడీ అహంకార ధోరణికి అద్దం పట్టే విధంగా ఉన్నదని, దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతిని కించపరిచే విధంగా ఉన్నదని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవినాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నతమైన పార్లమెంట్ భవనాన్ని దేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడం యావత్ గిరిజన జాతిని కించపరిచే విధంగా ఉందన్నారు. అందుకు దేశంలో ఉన్న గిరిజనులు అందరూ ఏకంకావాలని, గిరిజన వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గిరిజనులకు రావాల్సిన 12 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు.

ములుగు గిరిజన యూనివర్సిటీని కూడా వేరే రాష్ట్రాన్ని తరలించడంలో కుట్ర చేసిందన్నారు. గిరిజన ఆదివాసీ ప్రాంతం అయిన బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో కూడా విఫలమైందన్నారు. తక్షణమే మోడీ యావత్ గిరిజన సమాజానికి క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా గిరిజనులంతా ఏకమై పార్లమెంట్ ముట్టడి చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు నాగ నాయక్, చిరంజీవి నాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కట్టుగూడెం గ్రామానికి చెందిన తుడుందెబ్బ నాయకులు పూనెం పాపారావు(పార్థు)-లావణ్యల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు పోలేబోయిన వెంకటేశ్వర్లు, చింతా రమణ, కూసం రమేష్, కుంజా రామనాథం, మని, కల్తీకృష్ణవేణి, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, పెద్దినేని వెంకటేశ్వర్లు, బిజ్జా శ్రీరాములు, కుంజా లక్ష్మయ్య, వజ్జ సుజాత, కారం సుజాత తదితరులు పాల్గొన్నారు.

నాలా సేవ చేసే నాయకుడు రాష్ట్రంలో లేడు

డోర్నకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని బీరిశెట్టిగూడెం, వాల్యాతండా, దాట్ల గ్రామాలలో గురువారం డోర్నకల్ శాసనసభ్యులు డీఎస్ రెడ్యానాయక్ పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం రెడ్యా నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్టు, వద్ధాప్య పెన్షన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. బీరిశెట్టి గూడెం నుండి దాట్ల గ్రామం వరకు రూ.రెండు కోట్ల పదిలక్షలతో తారు రోడ్డు, దాట్ల గ్రామంలో రూ.10 లక్షల అంతర్గత సీసీ రోడ్లు, దాట్ల గ్రామం నుండి చిల్లంచర్లకు వెళ్లే రోడ్డు రూ.నలభై లక్షలు, మొదలగు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు.అలాగే రాష్ట్రంలో ప్రజల్ని ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఉందన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో 42 సంవత్సరాల నుండి ప్రజలకు సేవచేసే అవకాశం కల్పిచ్చిన డోర్నకల్ నియోజకవర్గం నాకు దేవాలయం. నియోజకవర్గంలోని ప్రజలు దేవుళ్ళు, డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు నేను భక్తున్ని అన్నారు. నేను రైతు కుటుంబంలో పుట్టి సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్ గా ,ఎమ్మెల్యేగా నాకు అవకాశం కల్పించిన, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని, కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, భవిష్యత్తులో డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేయాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని భావించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అభివద్ధి పథకాలను ప్రజలకు అందిస్తూ, బీఆర్ఎస్ పార్టీ భారత దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, డోర్నకల్ యూవజన నాయకులు డీఎస్ రవిచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తహశీల్దార్ శివాణి, మండల ఎంపీడీవో విజయలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు, తొర్రూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, దుండి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పెండ్యాల నరేష్, సోమ్లా నాయక్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలను తక్షణమే చర్చలకు పిలవాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి వీవోఏలను తక్షణమే చర్చలకు పిలవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఎలు తమ సమస్యలు పరిష్కరించాలని గత 38రోజులుగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం మానుకోటలో వివేకానంద సెంటర్‌లో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ నిరసనను ఉద్దేశించి వంగూరు రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 17వేల మంది తమ సమస్యలు పరిష్కరించాలని నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. వారు కోరేటువంటి కోరికలు గొంతెమ్మ కోరికలు కావని కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, ఐడికార్డులు ఇవ్వాలని, ఒక్కొక్క వివోకి వ్యక్తిగతంగా బీమా సౌకర్యం కల్పించాలని, పది డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుందన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, మల్లయ్య, సరోజ, సుధాకర్, వాసం దుర్గారావు, తోటశ్రీనివాస్,వెంకన్న,హేమ, సేవియా,బిందుపాలు,నాగమ్మలు పాల్గొన్నారు.

గార్ల : వివోఏల సమస్యల పరిష్కారానికి వివోఏలు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్‌లను పరిష్కరించాలని సీఐటీయూత మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో వివోఏల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న నిరవధిక సమ్మె గురువారం 39వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అయిదు వారాలపాటు వివోఏలు అనేక రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లినా స్పందించడం లేదని వారి సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, టీజేఎస్ రాష్ట్ర నాయకులు జిమురళితారక్‌లు సంఘీబావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం జిల్లాకన్వీనర్ చింతా మౌనిక, మండల నాయకులు బి.ఉమా, వినోద, అరుణ, వీరలక్ష్మి, చంద్రకళ, జ్యోతి, శారద, కల్పన, సరోజ, శ్రీజ, లత, విజయ, సునీత, మాలతి, సురేష్, విజయ్ కుమార్, మనోహర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి దశల వారి ఐక్య ఆందోళన

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సర్పంచ్‌లకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు ఇచ్చేం దుకు నిర్ణయించామని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరు లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల వినతిపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలని, పీఆర్‌సీలో నిర్ణయించిన బేసిక్ వేతనం జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్‌కు రూ.15500, బిల్ కలెక్టర్లు, కారోబార్లకు రూ.19500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని, పెరుగుతున్న జనాభాకనుగుణంగా గ్రామపంచాయతీ సిబ్బంది సంఖ్యను పెంచాలని, ప్రతినెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లిస్తూ పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి వర్కర్‌కు రూ.5లక్షల ఇన్సూరెన్స్ రూ.10లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, ఏడాదికి మూడుజతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని రవి డిమాండ్ చేశారు.

రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసీగా ఏర్పడి దశల వారి ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా జరుగు ఆందోళన కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పాడ్యాటీకు, జిల్లా నాయకులు గుండాల సోమనరసయ్యలు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బానోతు యాకయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్మన్ బిందు



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాలను అభివద్ధి పరుస్తున్నారని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్, మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందునాయక్‌లు అన్నారు. మండలంలోని కంబాలపల్లి లక్ష్మీనరసింహ స్వామి గుడిప్రాంగణంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ఆధ్వర్యంలో మండల కంబాలపల్లి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు,ఆత్మీయులకు,శుభాభినందనలుతెలియ జేశారు. కేసీఆర్ నాయకత్వం వచ్చిన తర్వాత గతంలోని పరిస్థితులకు భిన్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నిరంగాలను అభివృద్ధి చేస్తూ, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయంలో అర్ధ రాత్రిళ్ల కూడా ఎదురుచూస్తూ ఉండేవాళ్ళమని, ఇప్పుడు 24 గంటలు కరెంటు సరఫరా చేస్తూ, రైతులకు రైతుబంధు కింద రూ.10వేలు ఇస్తున్నారని, పేదింటి ఆడపిల్లలకు మేనమామగా రూ. 1,00,116లు ఇస్తున్నారని, గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్‌వాడీల ద్వారా పోషక ఆహారం అందిస్తూ, ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు, కేసీఆర్ కిట్ అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ఇంగ్లీష్ మీడియం విద్యను అందించే దిశగా గురుకులాలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, త్వరలోనే పోడు పట్టాలు పంపిణీ చేసుకోబోతున్నామని, అలాగే మహబూబాబాద్ జిల్లాను ఏర్పాటు చేసి అభివద్ధి చేసుకుంటున్నామని, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలు మంజూరు చేసుకున్నమని తెలిపారు. ఇలా అన్నిరంగాలను అన్ని వర్గాలను అభివృద్ధి చేసుకుంటున్నామని, ఈ అభివద్ధి ఫలాలు అందరికి చేరువ చేస్తూ ప్రజలకు వివరించడానికి ఈ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశ్యం బీఆర్ఎస్ కుటుంబ సభ్యులలో ఎద్దైనా ఇబ్బందులు, అభిప్రాయ భేదాలు లేకుండా పరిష్కరించుకునే ఒక వేదిక అని ఆదిశగా మనం అందరంకలిసి కట్టుగా ఉండి మనలోని వైరుధ్యాలను రూపు మాపుకోవాలని, మన బయ్యారంలోని స్థానికనాయకత్వాన్ని బలోపేతం చేసుకొని రాబోయే ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితికి అఖండ విజయం అందిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి చేపూరి మౌనిక, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్‌లు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దళిత, గిరిజన వ్యతిరేకి : కాంగ్రెస్

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశ ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా దళిత, గిరిజన వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నారని మాజీ జెడ్పీటీసీ జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్‌నాయక్‌లు విమర్శించారు.గురువారం మహబూబాబాద్ పట్టణంలోని బెల్లయ్యనాయక్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని గౌరవించకుండా ఉద్దేశ్యపూర్వకంగా గిరిజనురాలైన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ని కావాలని అవమానస్తుందన్నారు. ఈనెల 28వ తేదీ సావర్కర్ జన్మదినం నాడు కావాలనే పార్లమెంట్ ఆవిష్కరణను పెట్టుకున్నది. సావర్కర్ బ్రిటిష్ ఏజెంట్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారి తరపున ఉద్యమకారులను వ్యతిరేకించినవాడన్నారు బ్రిటిష్‌వాళ్ళు ఈ దేశాన్ని పాలించాలని కోరుకున్న వాడు, భారత ప్రజలు స్వాతంత్రం కోసం పోరాడవలసిన అవసరం లేదని చెప్పినవాడు ఆయన జన్మదినంరోజు పార్లమెంట్‌ను ప్రారంభించడం అంటే భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య విలువల్ని అవమానం చేయడమే సావర్కర్ కానీ ఆర్ఎస్ఎస్ కానీ భారత రాజ్యాంగాన్ని గౌరవించలేదన్నారు. భారత రాజ్యాంగం బదులు మనుధర్మం ఉండాలని కోరుకున్న వారు అటువంటి వారి పుట్టినరోజున ప్రజాస్వామ్యానికి సింబల్ అయిన పార్లమెంట్‌ను ప్రారంభించడం అంటే ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే అని, అందువలన దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులు ఏకమై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు తెలంగాణ ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మీద తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. గిరిజనుల పట్ల బీజేపీ, బీఆర్ఎస్ ఒకే విధానాన్ని కలిగి ఉన్నదన్నారు. ఈ రెండు పార్టీలకు గిరిజన ప్రజలు తమ నివాస స్థానాలైన గూడాలకు, తండాలకు రానీయకుండా బహిష్కరించాలన్నారు ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనులు, మేధావులు, విద్యార్థులు ఉద్యోగులు పార్టీలకతీతంగా కలిసి రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో గుగులోత్ వెంకట్ నాయక్, వెంకన్న నాయక్, తేజావత్ శంకర్‌నాయక్, తిప్పర్తి శ్రీధర్, లింగాల వీరభద్రంగౌడ్, బడేటి కరుణాకర్, మేకల శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో పశువుల పాక, గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని బొమ్మకల్లు లో బుధవారం రాత్రి పిడుగు పడి పశువుల పాక, గడ్డివాము దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 40వేల ఆస్తి నష్టం వాటి ల్లింది. అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గ్రామానికి చెందిన బీసు యాదగిరి పశువుల పాక మీద పిడుగు పడి మంటలు వ్యాపించా యి. దీంతో పశువుల పాకలోని పట్టాలతో పాటుగా, పక్కనున్న 40 మోపు ల గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీల్లో మండలానికి ద్వితీయ స్థానంలో గెలిచి బహుమతి సాధించినందుకుగాను క్రీడాకారులను అభినందించారు. అదేవిధంగా మండలంనుండి లూనావత్ నవీన్ మంగోళీగూడెం, భాధావత్ అంజి మేఘ్య తండా, కబడ్డీమహిళా విభాగంలో మండల కేంద్రానికి చెందిన జినుక భవానిలు 28,29,30 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి టీంలో సెలెక్ట్ అయినందుకు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ గ్రామాలలో క్రీడ మైదానాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను వెలుగు తీసేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్ సుందర్, తహశీల్దార్ రామకృష్ణ వరప్రసాద్, నాయకులు వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్ మల్లయ్య పీఈటీలు పుష్పలీల, శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదల వివాహానికి కొండంత అండ కేసీఆర్

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదల పెళ్లిళ్లకు కొండంత అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 87 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని, పనిచేసే ప్రభుత్వంవెనుక ప్రజలు ఉండి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, అశోక్, వెంకటొరెడ్డి, లక్ష్మణ్, రెడ్యా,రఫీక్‌లు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-బయ్యారం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వాలీబాల్ క్రీడలో ప్రతిభ చూపి జిల్లా ఫస్ట్ వచ్చిన బయ్యారం మండల బాయ్స్ టీమ్‌కు మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ అభినందిస్తూ ఈ కృషి, పట్టుదల కొనసాగించి రాష్ట్రస్థాయిలో మొదటిస్థానంలో గెలుపొంది మన బయ్యారం మండలానికి, మన మహబూబాబాద్ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వాలీబాల్ టీమ్ సభ్యులకు ప్రోత్సాహకంగా రూ.10వేలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, పీడీ వాలునాయక్, పీఈటీ పద్మ, టీమ్ మేనేజర్ మోతీలాల్, క్రీడాకారులు రంజిత్, సంజయ్, మహేష్, రహీం, పాండు, సిద్దార్థ, ఎస్.ప్రవీణ్, సిహెచ్ ప్రవీణ్, హర్ష, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాకే ఉత్సవాలు నిర్వహించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగవైభవంగా ప్రభుత్వ సొమ్ముతో నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రంగం సిద్ధం చేసుకున్నదని కానీ ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలని సీపీఐ కేసముద్రం మండల కార్యదర్శి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ వందల కోట్ల రూపాయలు ప్రజల డబ్బుతో ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గం తీర్మానించిందని అందుకు కేటాయింపులు కూడా జరిగాయని. రైతాంగానికి నష్టపరిహారం చెల్లిస్తానని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించి నెల రోజులు కావస్తున్నా నేటికీ అతిగతి లేదని ఐకేపీ కేంద్రాలలో ధాన్యం రాశులుగా పోసి నెలలు గడుస్తున్నా వర్షాలకు తడిసిపోయిన ఖాళీ బస్తాలు లేవని, కొద్ది రోజులు లారీలు దొరకడం లేదని, కొద్ది రోజులు రైతులను అరిగోస పెడుతున్నారని, ధాన్యం కొనుగోలు చేయని మిల్లర్ల అంతు చూస్తామని అధికార పార్టీ నాయకులు గాండ్రిస్తున్నారని ఇప్పటివరకు ఎంతమంది మిల్లర్లపై చర్య తీసుకున్నారో చెప్పగలరని ఆయన ప్రశ్నించారు.

తరుగు తీయొద్దని తీస్తే తీవ్ర చర్యలు ఉంటాయని పైపైన మాట్లాడుతున్నారని క్షేత్రస్థాయిలోకి వెళితే అసలు విషయం బయట పడుతుందని జూన్ 2కు ముందే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందించాలని 25న వచ్చిన ఇంతవరకు ఆసరా పెన్షన్లకు దిక్కు లేకుండా పోయిందని, ప్రతినెలా ఆసరా లబ్ధిదారులు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారే తప్ప గత తొమ్మిది సంవత్సరాల కాలంగా కనీసం ఒక నెల కూడా సక్రమంగా ఆసరా పెన్షన్ పంపిణీ చేయలేదని ఆయన ఆరోపించారు.

పీఆర్‌టీయూ సేవలు ప్రశంసనీయం



నవతెలంగాణ-తొర్రూరు

పీఆర్‌టీయూ తొర్రూర్ మండలశాఖ సేవలు ప్రశంసనీయమని మండల ఇంచార్జ్ విద్యాశాఖాధికారి గుగులోతు రాము అన్నారు. గురువారం స్థానిక సమత డిగ్రీ కళాశాలలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సెస్సీ ఉచిత వేసవి శిక్షణ తరగతులను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పలు సూచనలు చేశారు. చదువుతో సాధించలేనిది ఏది లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పడానికి ఈ మధ్య లో వెలువడిన ఎస్ఎస్‌సీ ఫలితాలే నిదర్శనమన్నారు. ముఖ్యంగా 10 జీపీఏ. 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలే అధికమని గుర్తుచేశారు. విద్యార్థులు ఇష్టపడి చదువుకొని, తల్లి తండ్రుల ఆశయాలను నిలబెట్టాలని, సమాజానికి మంచి సేవ చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం సీనియర్ నాయకులు రాయిపెల్లి యాకయ్య, ఉపాధ్యాయులు గంగిశెట్టి రమేష్, శివకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం కేంద్రంలో లక్ష్మీసాయి గార్డెన్‌లో ఉప్పరపల్లి గ్రామ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వీరన్న కూతురు సారి ఫంక్షన్ కు హజరైన కేసముద్రం ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సంకు శ్రీనివాస్ రెడ్డి, వీరు నాయక్, మంచాల , యాకరాజ్యం, ఎసల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఆకేరువాగు నుండి ఎలాంటి అనుమతులు లేని నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గురువారం గ్రామస్తుల ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఎమ్మార్వో ను వివరణ కోరగా స్పందన రాలేదు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

క్రీడాకారులకు కిట్ల పంపిణీ

నవతెలంగాణ-దంతాలపల్లి



దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామ యువకులకు క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్లను బొడ్లాడ గ్రామ బిజెపి పార్టీ గ్రామ బూత్ అధ్యక్షులు శంకరబో యిన రామచంద్రయ్య, భారతీయ జనతా యువ మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి శంకర బోయిన సురేం దర్‌లు గురువారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెప్ప అశోక్, ఎర్రం హేమంత్, మేకల మహేష్, జెనిగల ఉదయ్ గౌరబోయిన తిరుమలేష్, కల్లాంచర్ల నవీన్, గువ్వ విజయ్, ముత్యాల మధు, ఎర్రం చైతన్ ఏళ్ళరి నరేష్, కొత్తపల్లి సందీప్, ఏళ్ళూరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్సీ ఆశీర్వాదం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.షేక్ గౌస్, మాజీ ఎంపీటీసీ అనీఫాల కూతురు షేక్ సానియా మహమ్మద్ బాసిత్‌ల వివాహ శుభకార్యం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గీ రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, పోతు రమణారెడ్డి, జనగాం సత్యం, సుమన్, సిరికొండ యువసేన జిల్లా నాయకులు బెరుగు రాకేష్, కొత్తగట్టు సాయి, గుర్రం ఆకాష్, సంజీవరావు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో లింగగిరి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పోతురాజు సహిత పెద్దమ్మతల్లి స్థిరయంత్ర విగ్రహప్రతిష్టాపనకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఎంపీటీసీ, రైతుబంధు సమితి కన్వీనర్ బురి తిరుపతి, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ జక్క అశోక్, జెడ్పీటీసీ పత్తి నాయక్, పార్టీ ముఖ్యనాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలోని మహాదేవ సాంబశివ దేవాలయంలో ధ్వజస్తంభం పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి అన్నారు. కొప్పుల గ్రామంలో మహాదేవ సాంబశివ దేవాలయంలో ఇటీవల వీచిన ఈదురు గాలులకు ధ్వజస్తంభం విరిగి కింద పడిపోయినది. గురువారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ పూజార్లతో కలిసి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. దేవాలయ అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, సామల ధనంజెయ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-పర్వతగిరి

ధాన్యం కొనుగోలు చేసే విధానంలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని తహసిల్దార్ కోమిఅజ్మీరా, పర్వతగిరి ఎస్సై డి.దేవేందర్ లు తెలిపారు. మండలంలోని అనంతారం, నారాయణపురం గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడి రైతులతో నేరుగా మాట్లాడారు. వడ్ల ఎగుమతి, దిగుమతి మరియు తరుగు విషయాల్లో ఏదైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా వారి దష్టికి తాడుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు తౌటి దేవేందర్,రామ్మోహన్, హమాలీలు మరియు రైతులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని పలు గ్రామాలలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయని పలు గ్రామాలు ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. మండలంలోని దబ్బీర్‌పేట గ్రామంలో సుమారు 200 నుండి 300 వందల కుక్కలు ఉన్నాయని వీధులలో ప్రజలు తిరగాలంటే అనేక అగచాట్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం శునకాలను చంపొద్దు అనే ఆంక్షలు విధించడంతో గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైపోయింది. ఈ మధ్యకాలంలో కుక్కలకు పిచ్చి లేసి రోజుకు ఒకటి చచ్చిపోతుందని ప్రజలు తెలిపారు. చనిపోయిన శునకాలను గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగిస్తున్నారు. పిచ్చి లేసిన కుక్కలు జనాల మీదకు ఎగబడుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో కుక్కకాటుకు ఎంతోమంది బలైన సంగతి విధితమే. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీవారి సేవలో నెక్కొండ యువకులు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

తిరుమల తిరుపతిలోని శ్రీవారి సేవ కార్యక్రమంలో నెక్కొండ మండలంలోని యువకులు పాల్గొన్నారు. మండలంలోని సాయిరెడ్డిపల్లె, నెక్కొండ, దీక్షకుంట గ్రామాలకు చెందిన యువకులు ఏడు శ్రీవారి సేవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మేడిద శ్రావణ్, సంఘ రాజేష్, నగిరెడ్డి కుమారస్వామి, రాకేష్, హరీష్, రాజ్యవర్ధన్, హరికష్ణ, విజేందర్,అశోక్, బాలకష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు టేబుల్ టెన్నిస్ జిల్లాస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతామహాలక్ష్మి తెలిపారు. టేబుల్ టెన్నిస్ జిల్లా స్థాయి క్రీడలలో బి. శరణ్య, పీ. శ్వేత, పి. సుష్మిత రాణించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. 100 మీటర్స్ రన్నింగ్ పోటీలలో తతీయ స్థానంలో మెడల్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, హెచ్ఎం సీతామహాలక్ష్మి అభినందించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నేడు ఉదయం 10 గంటలకు పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరవుతున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలం లో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

30న మడికొండ పీటీసీలో వాహనాల వేలం

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసుల్లో గడువు ముగిసిన వాహన యజమానులు తిరిగి తీసుకపోని 55 ద్విచక్రవాహనాలు, 16 ఆటోలు,3 కార్లను తుక్కు ప్రాతిపదికపై మే 30న మడికొండలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు సంబంధిత పోలీస్ అధికారుల సమక్షంలో వేలం నిర్వహించడం జరుగుతుంది వేలంలో పాల్గొనదలిచినవారు వేలం జరుగురోజు ఉదయం 10గంటల నుండి వేలం నిర్వహించే సమయం వరకు వాహనాలను పరిశీలించుకోగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మరిన్ని వివరాల కోసం 87122685079 నంబర్కు సంప్రదించలని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బత్తుల కమలాకర్, పైడిమల్ల కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను ఎంపీటీసీ ధైనంపల్లి జమున, ఉప సర్పంచ్ సుమన్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కమలాకర్ కుటుంబానికి రూ.5వేలు, కమలమ్మ కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట నాయ కులు పొడిశెట్టి గణేష్, బత్తులకార్తీక్, కరణ్ బాబు, పాపయ్య, మోహన్, రాజేందర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్సీ ఆశీర్వాదం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లికి చెందిన మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షేక్ గౌస్, మాజీ ఎంపీటీసీ అనీఫాల కూతురు షేక్ సానియా మహమ్మద్ బాసిత్‌ల వివాహ శుభకార్యం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గీ రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, పోతు రమణారెడ్డి, జనగాం సత్యం, సుమన్, సిరికొండ యువసేన జిల్లా నాయకులు బెరుగు రాకేష్, కొత్తగట్టు సాయి, గుర్రం ఆకాష్, సంజీవరావు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నెక్కొండ

దీక్షకుంట గ్రామానికి చెందిన అనంతగిరి సతీష్ తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో వర్షం వస్తుండడంతో ఊరు బయట ఆరబోసిన తన వడ్లు తడుస్తా యని భార్య లావణ్యతో అక్కడికి వెళ్లారు. ఆ క్రమంలో పిడుగు పడింది. ఆ శబ్దానికి సతీష్ స్పృహ కోల్పోయాడు.ఎడమవైపు కాలు, చేయి శరీరం మొత్తం చర్మమంతా ఊడిపోయి అపస్మారకస్థితిలో పడిపోవడంతో పక్కనే ఉన్న భార్య మిగతా రైతులంతా అతనికి ప్రథమ చికిత్స అందించి వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

28న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష



నవతెలంగాణ-సుబేదారి

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 28 వ తేదీన జరుగనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ 2023 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరగనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2023. పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించబడుతుందని అన్నారు. మొదటిసెషన్ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు అలాగే రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణకు మొత్తం 4 రూట్స్ లలో 11 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందుకు అవసరమైన లైసెన్ఆఫీసర్స్, అసిస్టెంట్ లైసన్ ఆఫీసర్స్,రూట్ ఆఫీసర్స్, అధికారులను, సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు 5035 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు ఈ-అడ్మిట్ కార్డు ,ఐడి ప్రూఫ్ తీసుకురావాలని అన్నారు. పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేటు మూసివేయబడుతుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యేఅభ్యర్థులు, అలాగే ఇన్విజిలేటర్ విధులు నిర్వహించు సిబ్బంది ఎవ్వరూ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ పోన్లు, క్యాలిక్యూలేటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూ పి ఎస్ సి ప్రతినిధులు దిలీప్ కుమార్‌సింగ్, డీఆర్‌వో వాసుచంద్ర, డీడబ్ల్యూడివో మేన శ్రీను, డీసివో నాగేశ్వర్‌రావు, జీయం ఇండస్ట్రీస్ హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రము వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో స్టేషన్ రోడ్ లో బాపూజీ కమ్యూనిటీ హాల్ ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ కుట్టు మిషిన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పుఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ తో కలిసి మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు కషి చేస్తుంద అనంతరం శిక్షణ తీసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందించారు.

ఈ కార్యక్రమంలో చింతాకుల, జెడ్ఆర్‌సిసి మెంబర్ చింతాకుల సునీల్,డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్,సిరి స్వచ్ఛంద సంస్థ మ్యానేజర్ పరికి సుధాకర్,మహిళా ప్రాంగణం జిల్లా అధికారి జయశ్రీ,వికలాంగుల ఫోరమ్ అధ్యక్షులు అంబటి రాజేందర్, ఆర్పి అధ్యక్షులు లక్క ధనలక్ష్మి, సత్యానంద్,పోలేపాక లక్ష్మి తదితరులు హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఫర్టిలైజర్ డీలర్ మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి / నడికుడ

రోడ్డు ప్రమాదంలో పులిగిల్లవాసి ఫర్టిలైజర్ డీలర్ తాల్లపల్లి విజయ్ కుమార్ మతి చెందినట్లు హసన్‌పర్తి అడ్మిన్ ఎస్సై దేశిని విజయ్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం నడికుడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన తాల్లపల్లి విజయ్ కుమార్ పులిగిల్లలో జర్టిలైజర్ డీలర్‌గా షాపు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం విజయ్ కుమార్ ఎప్పటిలాగే ఫర్టిలైజర్ సామాను కోసం వరంగల్ వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో వంగపహడ్ క్రాసు రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు దాటుతున్న విజయ్ కుమార్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఘటనా స్థలంలో కానిస్టేబుల్ శంకర్‌నాయక్ మృతుడి ముఖం పూర్తిగా గుర్తు పట్టలేని పరిస్థితిని గమనించి ద్విచక్ర వాహనం నెంబర్ ఆధారంగా మతుడి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి మతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం యాదవనగర్‌కు చెందిన రైతు సాయిని సోమయ్య ఎద్దు బుధవారం రాత్రి గాలివాన బీబత్సానికి ప్రమాదానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రైతు కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. ప్రకృతి వైపరిత్యాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతు సోమయ్య వ్యవసాయం చేసుకునేందుకు ఆధారమైన రూ.40వేల విలువైన ఎద్దు మృతి చెందడంతో వారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. ఇలాంటి రైతు కుటుంబాల జీవితాల్లో భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట రైతులు మారపల్లి రాంచంద్రారెడ్డి, రాంరెడ్డి, పసుల శిరీష్ తదితరులున్నారు.

క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం : ఏసీపీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులకు క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని బ్యాట్ జాయింట్ సెక్రటరి, ట్రాఫిక్ ఏసీపీ డాక్టర్ ఎం.జితెందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని హసన్‌పర్తి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలఇండోర్ స్టేడియంలో బాలబాలికలు, యువతి యువకుల కోసం ప్రత్యేకంగా వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2023 ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపు ఓటముల పట్ల సమ దృష్టి కలిగి ఉన్నప్పుడే ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో ఉన్నతంగా రాణించగలరన్నారు. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉండడం సంతోషకరమన్నారు. క్రీడల వల్ల స్ఫూర్తి విజయానికి దారితీస్తుందని, సంకల్పం,నాయకత్వ లక్షణాలను పెంచుతుందన్నారు. ఏ రకమైన విజయానికైనా స్వీయ ప్రేరణ కీలకమన్నారు. బ్యాట్ వైస్ ప్రెసిడెంట్ డబ్ల్యూడీబీఏ జనరల్ సెక్రటరిఇ డాక్టర్ పింగిళి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మే 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26రకాల ఆటలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ కోశాధికారి డి.నాగకిషన్, హెడ్, ఫిజికల్ సై న్సెస్ విభాగం, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కోచ్‌లు శ్రీధర్, కె.రమేష్, డబ్ల్యుడిబిఎ సభ్యులు వి.టి.ప్రసాద్, ప్రొఫెసర్ దయానిధి, కిట్స్ డబ్ల్యు, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము రాజేందర్, హన్మంతరావు, శ్యామ్‌సుందర్, భాస్కర్, కష్ణవేణి, అరుణ్, శైలజ, నరేందర్, వెంకట స్వామి, రాహుల్‌తో పాటు 250 మంది క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్ఆర్ పరామర్శలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన బత్తుల కమలాకర్, బత్తిని సరోజన, కుతాటి ఎల్లమ్మ, పైడిమల్ల కమలమ్మ, పత్తిపాకకు చెందినఎండి.మహబూబ్ పాషా ఇటీవల వివిధ కారణాలతో చనిపోయారు. బాధిత కుటుంబాలను గురువారం టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి ఆయాచిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గట్లకానీపర్తి గ్రామానికి చెందిన మాజీ అధ్యక్షులు నూటంకి జనార్ధన్ అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న సత్యనారాయణరావు గురువారం సందర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు చింతల రవిపాల్, వడ్డేపల్లి శ్రీనివాస్, మారపల్లి కట్టయ్య, రాజు, ఆయన వెంట నాయకులు వైనాల కుమారస్వామి పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంచాలి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం యాత్రికులకు అబ్బూస్ ఫంక్షన్‌హాల్లో వ్యాక్సినేషన్‌ను అందుబాటులో ఉంచాలని కోరుతూ తవాక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఎ.జబ్బార్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు గురువారం వరంగల్ డీఎంహెచ్ఓ కాజీపేట వెంకటరమణను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ హజ్‌యాత్ర ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్ జిల్లా ఇమినైజేషన్ అధికారి ఆధ్వర్యంలో అబునుస్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 30న ఉదయం 10గంటలకు వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామన్నారు.హజ్‌యాత్రకు వెళ్లే ముస్లిమ్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాక్సినేషన్ పొందవలసిందిగా కోరినారు . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వరంగల్ నుండి వ్యాక్సినేషన్, సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ప్రభుత్వ వైద్యుడు మృతి



నవతెలంగాణ-దుగ్గొండి

ప్రమాదవశాత్తు చెరువులో పడి ప్రభుత్వ వైద్యుడు మృతి చెందాడు పడ్డాడు ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకున్నది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల కేంద్రంలోని ఈఎస్ఐ ఆసుపత్రికి చెందిన ప్రభుత్వ డాక్టర్ కరుడపెల్లి విజయ్ కుమార్ (42) దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేసవి సెలవుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వచ్చారు. శుక్రవారం ఉదయం తన పిల్లలను తీసుకుని లక్ష్మీపురం ఊర చెరువు వద్దకు కాలక్షేపానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి డాక్టర్ విజయ్ కుమార్ మృతి చెందాడు. డాక్టర్ విజయ్ కుమార్ భార్య పవిత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కాగా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందినవాడుగా పోలీసులు గుర్తించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీతంపేటలో షాట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయిన నేదునూరి సాంబయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే రమేష్ గురువారం కలిసి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి జరిగిన తీవ్ర ఆస్తి నష్టానికి ఎమ్మెల్యే ఆరూరీ రమేష్ చలించి కొంత ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇల్లు కోల్పోయిన కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తానని, బాదితుడి కూతురు వివాహానికి తనవంతు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ఎలక్ట్రిసిటీ కనెక్షన్ గురించి ఫోన్ లో ఏడీతో మాట్లాడారు. ఎమ్మెల్యే మాటలకి గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తంచేస్తూ జై తెలంగాణ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్, ఎంపీపీ కేతపాక సూనితరాజు, మాజీ జెడ్పీటీసీ సుభాష్, స్థానిక సర్పంచ్ జనగాం శరత్ కుమార్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర స్వప్న తిరుపతిగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, మండల నాయకులు గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు అశోక్, వార్డ్ మెంబర్స్ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల హర్షం

నవతెలంగాణ-హసన్‌పర్తి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ అంశంపై సీఎం కెసిఆర్ ఆమోదం తెలపడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం జూనియర్ పంచాయతీ కార్యదర్శు లు సంతోషంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీతరాజు, జడ్పిటిసి రేణికుంట్ల సునీతప్రసాద్, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,సీనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఎంపీడీవో ఆర్.రామకష్ణ , ఏపీఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు మాలతి, రత్నాకర్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, రాజ్ కుమార్, సంతోష్, ప్రభ, హరిత, కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అనుమానస్పదస్థితిలో ఓ వివహిత మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.పర్వతగిరి మండలం చింత నెక్కొం డ గ్రామానికి చెందిన వీరయ్య కూతురు సునీతకు లింగగిరి గ్రామానికి చెందిన కొల్లూరి(బాల్నే)కుమార్ కి 15 ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్దీ సంవత్సరాలు సజావుగా సాగిన కాపురంలో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి భార్య, భర్తల మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తుంది. కాగా గురువారం ఎంతకూ సునీత లేకపోవడంతో చుట్టుపక్కల వాళ్ళు గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా స్పృహ కోల్పోయి జీవచ్ఛవంలా పడి ఉంది. స్థానికులు ఆమెను నర్సంపేట ఆసుపత్రికి తరలించగా సునీతను డాక్టర్లు పరిశీలించి ఆమె మరణించినట్లు తెలిపారు.

సునీత మరణంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాత్రి జరిగిన గొడవ వల్ల ఆమె ఏమైనా చేసుకుందా.. లేక భర్త ఆమెను ఏమైనా చేశాడా ! అనే అనుమానాలు వెలువెత్తుతున్నాయి. కాగా తన కూతురు సునీత మరణంకు భర్తపై అనుమానం ఉన్నట్లు మతురాలి తండ్రి వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్యను కుమార్ రాత్రి జరిగిన గొడవలో బలంగా కొట్టడం మూలంగానే ఆమె మరణించినట్లు బాధితురాలి తండ్రి ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న నెక్కొండ సి.ఐ.హతీరాం గ్రామానికి చేరుకుని మతురాలి బంధువుల నుండి గ్రామస్థుల నుండి వివరాలు తెలుసుకుని మతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

ఘనంగా ఇప్టా ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మట్టెవాడ

ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 80వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ శివనగర్ తమ్మెర భవన్‌లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే భాషిమియ ఇప్టా జెండాను ఎగరవేసారు. అనంతరం అమరజీవి కామ్రేడ్ మదాల రంగరావు 75 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 25 మే 1943 బొంబాయిలో జర్మనీ ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమం నుండి ఆవిర్భవించిన ఇప్టా ఆ తర్వాత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్ని చైతన్యవంతులను చేసే కృషిలో నిమగ్నమై ఘనత వహించింది. స్వాతంత్ర్య సాధనకు ప్రజాకళలు, ప్రజా సాహిత్యం ద్వారా కొత్త కళారూపాలు సష్టించడం, తద్వారా ప్రజలను మేల్కొల్పడం అనే ప్రధానలక్ష్యంతో స్థాపించిన ఇప్టా దేశం నలుమూలలకు విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నిర్మాణ బాధ్యులు గన్నారం రమేష్ , దామెర కృష్ణ, మున్ని, సుప్రియ, హరిబాబు, సాంబలక్ష్మి , రేణుక, మంజుల, జన్ను రాజు, దస్సు, శారద, వసంత, శాంత, స్వప్న, రజిత, నీలిమ, కవిత, కల్యాణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్ద పనిచేసే చోటే వేతనం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఉపాధి కూలీలు ఇంటి వద్ద పనిచేసే చోటే వేతనం తీసుకునే ఛాన్స్ ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎం.నరసింహస్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూలీలుతమ వేతనాలు తీసుకునేందుకు నానా ఇబ్బందులుపడే ఈజీఎస్ కూలీలకు ఇంటి వద్ద, పనిచేసే చోటనే వేతనాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. వరంగల్ డివిజన్‌లో 408 పోస్టాఫీసులు ఉన్నాయని, ఉపాధి హామీ కూలీలకు ఉపయోగపడే సేవింగ్, ఐపిపిబి ఖాతాలు తెరుచుటకు అన్ని పోస్టాఫీసులలో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ పోస్టల్ ఖాతాలు తీసుకుంటే ఇంటి వద్ద, పనిచేసే చోటనే వేతనాలు తీసుకోవచ్చునని, ఈ సౌకర్యాన్ని, అవకాశాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో కోరారు.

బ్యూటీషియన్ ఉచిత శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిఆర్ డిఏ వారి సహకారంతో ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ ఉచిత శిక్షణ తరగతులను బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, యువతులు స్వయం ఉపాధి రంగాలలో శిక్షణతో ఆర్థిక పరిపూర్ణి సాధించగలుగుతారని ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. అందులో భాగంగానే ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్, బ్యూటిషియాన్ వంటి స్వయం ఉపాధి రంగాలలో ఉచిత శిక్షణ అందించడంతో పాటు వారికీ ఉపాధి అవకాశాలు అందిస్తున్నామని తెలిపారు. ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ ఉచిత శిక్షణ తరగతులను మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో సూరిపల్లిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన భవనాన్ని గురువారం ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ దూరభారాన్ని తగ్గించి ప్రజల చెంతకే వైద్య సేవలందించేందుకు పల్లె దవాఖానాలు ఏర్పడ్డాయి. పల్లె దవాఖానలో ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమాంతరంగా పనిచేస్తాయి. వీటిలో 12 రకాల ఆరోగ్య సేవలందిస్తున్నారు. ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాలుగా మార్చడం ద్వారా ప్రభుత్వం వైద్య సేవలను గ్రామాలకు చేరువ చేయడానికి విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ నాయక్, జడ్పీటీసీ హరికిషన్, సరోజ, సూరయ్య, సూరిపల్లి లింగగిరి, కందిగడ్డ, తోపాన్ గడ్డ తండా ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ విజేతకు అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన శాఖమూరి శ్రీ సాయి అశ్రిత్‌కు సివిల్స్ ఫలితాలలో 40వ ర్యాంకు రావడంతో అశ్రిత్‌కు జర్నలిస్ట్, ఆర్టీఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనగరపు శోభన్‌బాబు గురువారం పూల బొకేఇచ్చి అభినందించి ఘనంగా సన్మానించారు. పలువురు అభినందనలు తెలిపా రు. అదాలత్ నుంచి అడ్వకేట్స్ కాలనీలోని అశ్రిత్ ఇంటివరకు వాహనంలో ర్యాలీగా తీసుకొచ్చి అభినందించారు.

క్రీడలతో సంబంధాలు మెరుగవుతాయి

నవతెలంగాణ-మట్టెవాడ

క్రీడల వలన వ్యక్తుల మధ్య సత్సంబంధాలు మెరుగవుతాయని వరంగల్ ట్రాఫిక్ సిఐ బాబులాల్ అన్నారు. గురువారం ఐఎంఐ హాల్లో జరిగిన వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టు క్రీడల సన్నాహక సమావేశానికి బాబూలాల్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు క్రిడలకు సంబంధించిన వస్తు సామాగ్రిని జర్నలిస్టులో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉరుకుల పరుగుల జీవితాలతో, పని ఒత్తిడితో సతమతమవుతున్న జర్నలిస్టుల మధ్యఇలాంటి స్నేహ పూర్వక ఆటల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో మానసికల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మట్ట దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, పెరుమండ్ల మధు,నాయిం, సుధాకర్, బండి రవి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ లో ఏకశిల విద్యార్థినికి 1306వ ర్యాంక్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈరోజు విడుదలైన ఎంసెట్ ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థిని కే.సంధ్యాదేవి మెడికల్ అండ్అగ్రికల్చర్ కేటగిరీ లో 1306 సాధించినట్లు ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏకశిలా విద్యార్థులు ఎంసెట్ ఫలితాలలో కూడా సాధిం చడం గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ముచ్చ జితేం దర్‌రెడ్డి, ప్రిన్సిపల్స్ జి.సుధాకర్ రెడ్డి, ఈ.తిరుపతిరెడ్డి, ఎస్.రాజిరెడ్డి తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించిన టీఎన్‌జీవోలు

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీ వోస్ యూనియన్ అధ్యక్షులు ఆ కుల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమి టీకి హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆత్మీయ అభి నందనలు తెలిపారు. గురువారం టీఎన్‌జీవోస్ భవన్లో ఏర్పాటు చేసిన సమావే శంలో అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య , కార్యవర్గ సభ్యులు గడ్డం కేశవమూర్తి, వరప్రసాద్, నయీంలతోపాటుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లాల వెంకటరమణ ని కంకణాల సంతోష్, వి.సాయిరాం మిగతా సభ్యులకు అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు.

అభినందనలు తెలియజేసినవారిలో జిల్లా కార్యదర్శి బైరి సో మయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, రామునాయక్, సారంగపాణి, లక్ష్మీప్రసాద్, మోయిస్ జిల్లా నాయకులు సలీం, బింగి సురేష్, రాజమౌళి, గోపికృష్ణ, , శ్రీనివాస్, భరత్,రాజీవ్, పద్మ, ప్రణయ్, రమేష్, వెంకట రామిరెడ్డి, రాంప్రసాద్ తదితరులున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ చేర్పించడంలో భాగంగా గురువారం కళాశాల ఉపాధ్యాయ బృందం ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలను ఇంటింటికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హిమబిందు, శైలేందర్,వేణు,కల్పన,మల్లికార్జున్,రవీంద్రనాయక్,సునీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రేగొండ

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన రేగొండ మండల కేంద్రంలోని గడిపల్లి లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథల మేరకు వివరాలు గడిపల్లి గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య (75) తనను చూసుకునేందుకు కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో, వయసు మీద పడి ఏమి పనులు చేసుకోలేని, ఒంటరి జీవితాన్ని భరించలేక జీవనోపాధి గడవకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మనస్థాపానికి గురైన మల్లయ్య మండల కేంద్రంలోని దామరచెరువు సమీపంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటుగా వెళ్లిన బాటసారలు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో రేగొండ ఎస్సై నాని గంటి శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మల్లయ్య మృతదేహాన్ని పరిశీలించారు. మృతిని కోడలు మండల కోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

నిషేధిత గుడుంబా విక్రయాలు చేపట్టొద్దు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలో ఎవరైనా నిషేధిత గుడుంబా అమ్మకాలు జరిపినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ చల్ల రాజు అన్నారు. మండలంలోని రామకిష్టా పూర్ వి గ్రామానికి చెందిన అప్పని కొమురయ్య, కుంభం పోషాలు, ఎంబాడి పోషాలు, గర్మిళ్లపల్లి కి చెందిన తిప్పారపు రమేష్ గతంలో గుడుంబా అమ్మకాలు విక్రయించినందుకుగాను కేసులు అయ్యాయని. వీరిని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ గుడుంబా అమ్మకాలు జరుపకుండా స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి
మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు ఎల్బీనగర్ ,30వ వార్డు రెడ్డి కాలనీలో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. కాలనీల్లో సమస్యల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటి మరియు పురపాలక సంఘ మంత్రి కేటీఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారి ఆదేశానుసారం భూపాలపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపడుతూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు చెత్తాచెదారం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటిపరిసర ప్రాంతాల్లో ఉన్న నీటి తొట్టిలు, కూలర్లు ,పాత వస్తువుల్లో ఉండే నీటిని నిలువ లేకుండా చూసుకోవాలన్నారు.ఎండాకాలంలో తాగునీటి సమస్యలు లేకుండా నీళ్ల ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటినందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, మాడ కమల, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు వార్డు అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు దూకిటెద్దులు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

పిడుగుపాటుకు దుక్కిటెద్దులు మృతిచెందిన సంఘటన మండలంలోని గూడూరు, టిఎస్కే తండాల్లో చోటు చేసుకున్నాయి. గురువారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడడంతో గూడూరు గ్రామానికి చెందిన కుంట చెన్నయ్య దుక్కిటేద్దు, టీఎస్ కే తండాకు చెందిన భూక్య రవి కోడె మృతి చెందిందని తెలిపారు. పిడుగుపాటుకు దూకి తెద్దులు మృతి చెందడంతో రెండు గ్రామాల్లోని ఇద్దరూ రైతులకు సుమారు లక్ష ఇరవై వేలు నష్టం వాటి ల్లిందని అన్నారు. పిడుగుపాటుకు టిఎస్కే తండాకు చెందిన భూక్య వెంకన్న వరిగడ్డి దగ్ధమైందని నష్టపోం యిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులు మంద కొమరయ్య ధారావత్ బాలు నాయక్ లు ప్రభుత్వాన్ని కోరారు. గూడూరు గ్రామంలో కుంట చెన్నయ్యకు చెందిన రూ.60000 విలువైన దుక్కిటేద్దు పిడుగు పడి మృతిచెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

దళిత అడ్వకేట్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ దళితబంధు ఎంఆర్ పిఎస్ కొడుకులకు కూడా ఇచ్చాం అంటూ వ్యాఖ్యానించడం, దళితబంధు అవినీతి పై ప్రశ్నించినందుకు దళిత న్యాయవాది యుగేందర్ పై ఎమ్మెల్యే అనుచరులు భౌతిక దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దళిత బందులో అవినీతి జరిగిన దానిని స్వయాన ముఖ్యమంత్రి అంగీకరించారని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదీపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడడం శోచనీయం అన్నారు. దళితబంధు రాజకీయలకతీతంగా అర్హులైన దళితులందరికి ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్ ప్రకారం అందరికి ఇవ్వాలన్నారు. ఎం ఆర్ పి ఎస్ కొడుకులకు కూడా ఇచ్చామని ఒక దళిత ఎమ్మెల్యేగా ఉండి దళితులపై పరుష పదజాలం వాడడం సమర్థనీయం కాదన్నారు. దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న న్యాయవాదీకి మెరుగైన వైద్యం అందించాలని దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తుంగతుర్తి నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యను సష్టించడం సరికాదన్నారు. ప్రశ్నిస్తున్న నాయకుల మీద, జర్నలిస్టుల మీద, మేధావుల మీద దాడులు సరికాదని, ఇలాంటి ఘటనలు వ్యాఖ్యలు పునరావృతం కాకుండా పాలకులు అధికారులు చొరవ చూపాలన్నారు. లేనట్లయితే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని 27.05.2023. ఉదయం 10.00 గంటలకు గోవిందరావు పేట రైతు వేదికలో నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జితేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మండలం లోని రైతులు ఈ రాన్నున్న సీజన్లో 1000 ఎకరాలు పామ్ ఆయిల్ మొక్కలు నటుకోవడంకి సిద్ధంగా ఉన్నాయి అన్నారు. ఈ పంటపై రైతులకు అవగాహన కల్పిస్తూ సాగు చేయడానికి సిద్ధంగా ఉన్న రైతుల నుండి అప్లికేషన్స్ తిస్కోవడం జరుగుతుంది కావున ఇంట్రెస్ట్ ఉన్నా రైతుకు ఏకరానికి 57 మొక్కలు , డ్రిప్ అందించడం జరుగుతుంది. కావల్సిన డాక్యుమెంట్స్ రెవెన్యూ లాండ్ పట్టా పాస్ బుక్ మరియు ధరణి 1బి.. ఆధార్ కార్డ్. బ్యాంక్ అకౌంట్. నీటి వసతి బోరు లేదా బావి ఉండాలి. ఆయిల్ పామ్ సాగు కోసం న్యూ అప్లికేషన్స్ చేసుకోవడం , సబ్సిడి వివరాలు మరియు తోటల్లో మేలైన యాజమాన్యం.. అధిక దిగుబడులకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల, డ్రిప్ కంపెనీ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమవుతుంది. మొదటి 3 సంవత్సరాలు చెట్లు ఆరోగ్యవంతంగా పెరిగేందుకు



పోషక యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే 4వ సంవత్సరం నుండి మంచి దిగుబడి వస్తుంది. ఈ పంటలో చెట్ల వయసునుబట్టి ఎరువుల వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం మండలం లోని రైతులు అందరూ గోవిందరావు పేట రైతు వేదికలో శనివారం 27.05.2023 ఉదయం 10.00 గంటలకు నిర్వహిస్తామన్నారు. రైతులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

నూతన విద్యా సంవత్సరంలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని

నవతెలంగాణ - ములుగు



గత విద్యా సంవత్సరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడి ఆశించిన ఫలితాలను సాధించిన నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం 2023-24 విద్యా సంవత్సరంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు అభ్యసన అభివృద్ధి కార్యక్ర మం (లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం) పేరుతో పాఠశాల విద్యాశాఖ నూతన పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గురువారం తెలిపారు. గత విద్యా సంవత్సరం జిల్లాలో ఉన్న 265 ప్రాథమిక పాఠ శాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద న్నారు. తద్వారా విద్యార్థులలో సామర్థ్యాల సాధన శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులలో కూడా ఈ విధమైన సామర్థ్యాల సాధనకు రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లా స్థాయి అధికారులకు, పర్యవేక్షణ అధికారులకు, వివిధ సబ్జెక్టులో ఉన్నటువంటి విషయ నిపుణులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమం అమలుకు రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి శిక్షణ నిర్వహించి కరదీపికను రూపొందించిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని 265 ప్రాథమిక పాఠశాలలో, 45 ప్రాథమికోన్నత పాఠశాలలు, 40 ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం సంవత్సరం పాటు నిర్వహించడం జరుగుతుం దన్నారు. సు మారు 17,000 మంది విద్యార్థులకు సంవత్స రం మొత్తం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. జిల్లాలోని విషయ నిపుణులకి ఈ వేసవిలో శిక్షణ ఇచ్చి పాఠశాల ప్రారంభం అయ్యేసరికి సంసిద్ధం చేస్తామని అన్నారు. గత విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన తొలిమెట్టు ద్వారా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల సాధన ఆశించిన స్థాయిలో ఉన్నదని జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. 11,000 విద్యార్థులకు ఆగస్టులో ప్రారంభ పరీక్ష నిర్వహించి తొలి మెట్టు తర్వాత మార్చి నెలలో తుది పరీక్ష నిర్వహించి సామర్థ్యల సాధనను తిరిగి పరిశీలించారన్నారు. విద్యార్థుల ప్రగతిని ఆధారం చేసుకుని ఈ విద్యా సంవత్సరం అభ్యసన అభివృద్ధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుఉ ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.

దేశానికి దిక్సూచిగా తెలంగాణ...

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-రఘునాథపల్లి



గడిచిన 9 ఏళ్లలో తెలంగాణ అని రంగాల్లో అగ్రగామిగా నిలిచి దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందని మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు మండలంలోని కంచనపల్లి, శివాజీ నగర్, కోడూరు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు.. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు భారత రాష్ట్ర సమితి వైపు ఉన్నారని ఆయన తెలిపారు పచ్చిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గతంలో ఎప్పుడు కనిపించని విశ్వసనీయత లేని నాయకులు నేడు ఓట్ల కోసం కొత్త నాటకాలతో వేశాలతో వస్తున్నారని వారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం అన్నారు. కష్టపడి పని చేస్తున్న కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు ప్రజల ఆశీస్సులతో నాలుగు సార్లుఎమ్మెల్యే గా విజయం సాధించాలని ఇప్పుడు కేసీఆర్ ఆశీస్సులతో ఐదవ సారి గెలవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటా వివరించాలని కోరారు, మారుమూల ప్రాంతాల్లో రోడ్లు సిసి రోడ్లకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్. నామాల బుచ్చయ్య గౌడ్ మాజీ ఎంపీపీ స్టేషన్ ఘన్పూర్ ఇన్చార్జి వై కుమార్ గౌడ్ మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్ అశోక్, మండల కోఆర్డినేటర్ తిప్పారాపు రమ్య బాబురావు, మమత, ఎంపీటీసీలు బోల్లపల్లి సరోజన వెంకటస్వామి కామిడీ రమ్య రాజు, శివరాత్రి కొమురయ్య విజయ్ నాగేశ్వరరావు, బీర్రు మధు, దుబ్బాక హరీష్ గౌడ్, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు..మంత్రి సత్యవతి రాథోడ్
మండల పర్యటన

నవతెలంగాణ-మంగపేట

మండలంలో శుక్రవారం సాంఘీక సంక్షేమ, గిరిజన శాఖా మంత్రి సత్యవతి రాతోడ్ మండలంలో పర్యటించనున్నట్లు తహసీల్దార్ వై.శ్రీనివా సులు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన రెవిన్యూ గెస్టు హౌజ్ ను ప్రారంబింబిస్తారని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మార్కెట్ గోడౌన్ ప్రాంతంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్మించిన హిందుస్తాన్ పెట్రోలియం బంక్, వత్తి ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్మించిన కారం పొడి కర్మాగారాన్ని మంత్రి సత్యవతి రాతోడ్ ప్రారంబించనున్నట్లు తెలి పారు. అనంతరం బాలన్నగూడెం గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశా లలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేవించి మాట్లాడనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల అధికారులు, ఆయా గ్రామాల ఇంచార్జ్ అధికారులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ వై.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామంలో గంధం సుదర్శన్ కూతురు వైష్ణవి శుభకార్యానికి గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మంద అశోక్ రెడ్డి. శివశంకర్ గౌడ్. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు. సర్పంచ్ భద్రయ్య. మామిడి రవి. గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల వెంకటేష్. నాయకులు కాళ్ల రంగయ్య. తదితరులు పాల్గొన్నారు.

చల్లా నారాయణ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం సూరారం గ్రామానికి చెందిన ఎనగంటి సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. గురువారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శలు, ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు ఏరియా హాస్పటల్ లో మధవ రావు పల్లి గ్రామానికి చెందిన గందే శ్రీను, మధు తండ్రి గందే కనక రావు చికిత్స పొందుతుండాగా ఆయన ఆరోగ్య పరిస్థితులను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క గురువారం డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఐ అబ్బా పూర్ గ్రామానికి చెందిన మొలుగురి మొగిలి మనువడి మొదటి పుట్టిన రోజు వేడుకలకు ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి, గందే శ్రీను గందే మధు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నవాబుపేట గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ కనుక దుర్గమాత పండుగకు ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూడిది జయరాజేశ్వర్, ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిటిసిలు సిద్దులు ,రాజిరెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గణపతి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, డైరెక్టర్ ఆంజనేయులు, మహేందర్ పాల్గొన్నారు.

కులం పెద్ద మనుషుల ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ గురువారం నూతన కులం పెద్దమనుషులుగా కుంటి సాయిలు గట్టాగల స్వామి ఎన్నికయ్యారు. ప్రతి ఏడాది ఒకసారి రోహిణి కార్త పురస్కరించుకుని కోత్త పెద్ద మనుషులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పెద్ద మనుషులు సాయిలు, మహేందర్, కులం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై దృష్టి సారించాలి

సిఐటియు నాయకులు శ్వేత, ఉమ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి లో రోజు రోజుకు మహిళా ఉద్యోగులు పెరిగిపోతున్న నేపథ్యంలో యాజమాన్యం మహిళా ఉద్యోగుల సమస్యలపై దష్టి సారించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి శ్వేత, ఈసం ఉమలు డిమాండ్ చేశారు. వీరిరువురు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని భూగర్భగనులు, ఓసీలు, వివిధ డిపార్టుమెంటులలో పని చేస్తున్న మహిళా కార్మికుల కొరకు ప్రత్యేక రూములు, వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.మహిళల కోసం ఏర్పాటు చేసిన కమిటీ నామ మాత్రంగానే వ్యవహరిస్తున్నదని, కనీసం రెండు నెలలకు ఒకసారైనా కమిటీ సమావే శాలు జరపడం లేదని, కమిటీ సభ్యుల పేర్లు ఆయా గనులు, డిపార్ట్ మెంట్ లలో మహిళా కార్మికులకు తెలిసేలా యాజమాన్యం సూచిక బోర్డులు ఏర్పా టు చేయాలని, మహిళా సమస్యలు తెలుసుకునేలా కమిటీ చొరవ తీసు కోవాలని సూచించారు. మహిళల కోసం క్రచ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇంతవరకు క్రచ్ పైన ఇంకా గుర్తింపు ఉందని కొనసాగే సంఘాలు కానీ, యాజమాన్యం గాని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

కళ్యాణి యాదవ్ సస్పెండ్ విడ్డూరం

బీవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

శ్రీకష్ణుని రూపంలో ఎన్టిఆర్ విగ్రహావిష్కరణ విషయంలో అభ్యం తరాలు తెలిపినందుకు మా అసోసియేషన్ నుండి కరాటే కళ్యాణి యాదవ్ ను సస్పెండ్ చేయడం విడ్డురంగా ఉందని (బివైఎస్) బారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ అన్నారు.గురువారం మండల కేంద్రములో ఏర్పాటు చెందిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. శ్రీ కష్ణునికి ఎన్టీఆర్ కు ఎం సంబంధం ఉందో చెప్పాలన్నారు. అసలు అది మా అసోసియేషన్ కాదు కమ్మ అసోసియేషన్ గా మారినట్లు కనిపి స్తుందన్నారు.మా అసోసియేషన్ నుంచి కరాటే కళ్యాణి యాదవ్ స స్పెండ్ ను భారత యాదవ సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

నవ సమాజానికి నిర్మాణం కోసం నవతెలంగాణ

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



నవ సమాజ నిర్మాణం కోసం నవ తెలంగాణ అవసరం ఎంతైనా ఉందని సిపిఐఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో నవతెలంగాణ క్యాంపియన్ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వైద్యుడు డాక్టర్ నాగరాజు తో సంవత్సర చందా చేర్పించి మాట్లాడారు. భవిష్యత్తు సమాజ నిర్మాణం కోసం నిజాలను నిర్భయంగా రాసే నవ తెలంగాణ అవసరం సమాజానికి ఎంతో ఉందని అన్నారు. అధికారంలో ఉండి మన జీవన విధానంపై అనేక కట్టుబాట్లు విధిస్తున్న చాందసవాదాన్ని ఎదిరించి మంచి నవ సమాజాన్ని నిర్మించేందుకు నవతెలంగాణ చదవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్, డివైఎఫ్ఐ నాయకులు సంజీవ విలేఖరి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

ఏడిఏ శ్రీధర్

నవతెలంగాణ -ఏటూరునాగారం ఐటీడీఏ



మండలలోని విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే షాపు లైసెన్సులు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏడీఏ శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల విత్తన వ్యాపారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వానాకాలం సీజన్‌లో సంబందించిన నాణ్యమైన విత్తనానని రైతుకు అందించాలన్నారు. విత్తన డీలర్లందరు ప్రభుత్వ నిబందనల ప్రకారం విక్రయించాలన్నారు. సరైన లేబులింగ్ లేని గుడ్డ సంచుల్లో అమ్మె విత్తనాలు, లూస్ విత్తనాలను నకిలీ విత్తనంగా పరిగనిస్తామన్నారు. అలా ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ శ్రావణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యాపారం చేసుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ వేణుగోపాల్, ఏఈఓ రాజు, ఈశ్వర్, డీలర్లు పాల్గొన్నారు.

అంగవైకల్యం శరీరానికే మనసుకు కాదు

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు



అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదనే కృత నిశ్చయంతో కలిగి మనోధైర్యంతో ఉండాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఉప్పల అనిల్ కుమార్ చారి అనే యువకుడి పుట్టిన రోజు సందర్భంగా గురువారం అతని కుటుంబ సభ్యులతో కలిసి పుట్టిన రోజు వేడుకలను తస్లీమా ఘనంగా జరిపారు. అతడితో కేక్ కట్ చేపించి, నూతన వస్త్రాలు అందించారు. తస్లీమా మాట్లాడుతూ దివ్యాంగులు సమాజం నుండి ఎదురయ్యే ఆటుపోట్లకు తలోగ్గకుండా ఆత్మ సామర్థ్యంతో ముందుకు సాగాలని అన్నారు, దివ్యాంగులకు ఎలాంటి సమస్య వచ్చిన అక్కగా తోడుంటానని తస్లీమా తెలిపారు.తనకు పుట్టిన రోజు చేసినందుకు గాను అనిల్ తస్లీమాకు ధన్యవాదాలు తెలిపాడు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



నిధులతో కూడిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించాలని రెడ్డి ఐక్య సంఘాల కార్యాచరణ కమిటీ రెడ్డి మహిళా సంఘం ములుగు జిల్లా అధ్యక్షురాలు రెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో కోటగడ్డ గ్రామంలో రెడ్డి ఆత్మీయ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం రెడ్డి సంధ్యారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్యాచరణను ప్రారంభించి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేనట్లయితే వచ్చే ఎన్నికల్లో మాట తప్పిన వారికి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. రెడ్డి సంక్షేమం కోసం రెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జూన్ ఒకటో తారీకు మడికొండలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న రెడ్డి సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పసర గ్రామ కమిటీ అధ్యక్షులు మిర్యాల యాదగిరి రెడ్డి యానాల ధర్మారెడ్డి సామ సమ్మిరెడ్డి సునీత సమ్మక్క మరియు రెండు గ్రామాల కమిటీ సభ్యులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం ఇప్పించడంలో విఫలం

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప

నవతెలంగాణ-బచ్చన్నపేట

పంట నష్టపరిహారం ఇప్పించడంలో విఫలమైన జిల్లా ప్రజా ప్రతినిధులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంటనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు, తక్షణమే రాజీనామా చేసి రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఏ గ్రామంలో ఏ రైతు ఏ సర్వే నెంబర్లు ఎంత నష్టపోయిందో పూర్తి వివరాలను జాబితా గ్రామపంచాయతీలలో ప్రదర్శించాలన్నారు. రైతులు వడగండ్ల వానతోని నష్టపోయిన రైతన్న ఆదుకుంటామని చెప్పి నెల రోజులైనా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎకరాకు పదివేలు ఇస్తా అని నెలరోజులైనా ఇప్పటివరకు కూడా రైతుల అకౌంట్లో డబ్బులు వేయకుండా ఇబ్బంది పెడుతుంది అన్నారు. వడ్ల కొనుగోలు సెంటర్లలో రెండు నెలలైనా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చనిపోతే తనను జనగామ లోనే కలపాలని అనడం సిగ్గుచేటు అని అన్నారు. ఆయన జనగామ జిల్లాలో ఉన్న చెర్లను కబ్జా చేసినట్టు ఆరోపించారు. ఆయన కూతురు భూమిని కబ్జా చేశాడని పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని అంతకంటే దౌర్భాగ్యం ఏమి ఉండదని అన్నాడు. కబ్జాలా చేతిలో బందీగా ఉన్న జనగామ జిల్లాను కాపాడుకుంటామని అన్నారు. బీజేవైఎం జనగామ అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ , మండలం సీనియర్ నాయకులు పెండెం నాగేష్, పురెల్లి వెంకటరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ తిరుపతి, నాయకులు జలెందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

బిజెపి మండల అధ్యక్షుడు జవహర్ లాల్

నవతెలంగాణ - ములుగు

ఆరుగాలం శ్రమించిన రైతన్నలను నిలువు దోపిడి చేస్తున్న అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. గురువారం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. మహాజన్ సంపర్క్ లో భాగంగా మే 30 నుంచి జూన్ 30 వరకు మండల స్థాయిలో శక్తి కేంద్రం, బూత్ స్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, ఇన్చార్జి శ్రీమంతుల రవీంద్రాచారి, భూక్య జవహర్ లాల్ మాట్లాడారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ,కుటుంబ పాలనతో ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పాలన కొనసాగుతోందని రాష్ట్రంలోనూ కాషాయ జెండా ఎగరవేస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, కెసిఆర్ మాయమాటలకు ప్రజలు మోసపోకుండా చైతన్యవంతం చేయాలన్నారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు కారు పోతుల యాదగిరి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ ,నాయకులు సురేష్ కుమార్ ,శ్రీనివాస్, దేవేందర్, నూనె రాజు, సాంబయ్య గౌడ్, శ్రీధర్ ,రమేష్ ,ఓదేలు, పచ్చిమట్ల తిరుపతి, రంజిత్ కుమార్ ,పైడాకుల మల్లేష్, సుమన్ రావు ,మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.